
3

మార్చి,
1942.

సంవత్సరాది
సంచిక.



ముఖచిత్రం :
జెమినీవారి "బాలనాగమ్మ"
కాంచనమాల.

రికార్డు సంగీతంలో శ్రేష్ఠమైన దానిని



కోరినప్పుడల్లా హెచ్. ఎం. వి
లో విని ఆనందించగలరు

"హెచ్. ఎం. వి." కి ప్రత్యేకించిన
విఖ్యాత గాయకబృందములో కొందరు

* పసుపులేటి కన్నాంబ
* బెజవాడ రాజరత్నం
* ఎం. ఎస్. సుబ్బులక్ష్మి
* ఎన్. సి. వసంతకోకిలం
* వి. నాగయ్య

"హెచ్. ఎం. వి." గ్రామఫోన్ వ్యాపారులయొద్ద వీరి క్రొత్త గీతాలను విని, మీకు వలయు రికార్డులను నేడే కొనండి.

"హిస్ మాస్టర్స్ వాయ్స్"

ఏప్రియల్ 4-వ తేదీని విడుదల




Distributors :

SELECT PICTURES CIRCUIT, Bangalore, Bezwada.
SELECT THEATRES, Kingsway, Secendrabad.

"ఫిలెక్స్"

నమ్మకంగా, దీర్ఘకాలము పనిచేయునట్టి చేతి గడియారము.



అన్ని కాలములందు ఏమాత్రమూ తేడాలేకుండా తిరుగును. అనేకులు దీనిని ఉపయోగించి, ప్రశంసించి యున్నారు. "ఫిలెక్స్" అంతే తక్కువ ధరలో దొరికే మంచితరగతి గడియార మన్నమాట.

పదునైదు రాళ్ళతో పొదిగినట్టి, వెండితో మెరుగు పెట్టినట్టి, ఎటుతిప్పినా వ్యత్యాసం లేకుండా తిరిగే మేలురకమైన లీవరువాచి.

స్టీలు కేసుది	రు. 50/-
రోల్డుగోల్డు కేసుది	రు. 70/-

జలాల్ అండ్ సన్సు

(గవర్నమెంటు కాంట్రాక్టర్లు)

(సి) నెం. 46 రతన్‌బజారు, మద్రాసు.

బ్రాంచిలు :

189 మౌంట్‌రోడ్, మద్రాసు

1242/1, అబిడ్‌రోడ్, హైదరాబాదు (డక్కన్.)

ఆంధ్రభూమి

సంపుటం : ౧౦. చిత్రభాను, చైత్రము మార్చి, 1942. సంచిక : ౫.

విజయనగర మహారాజకుమార్ విజయానంద గజపతి:

పూసపాటి విజయానంద గజపతి ఆంధ్రమహాసభాధ్యక్షులైనప్పటినుండి ఆంధ్రోద్యమానికి క్రొత్త జవము, క్రొత్త జీవము ఉత్సాహము లభ్యమైనాయి.

పూసపాటి ఆనందగజపతుల ఆధ్వర్యాననే అలనాడు ఉత్తరాంధ్రము బ్రిటిష్‌వారి చేతులలోనికి జారింది. అట్లే ఈనాడు బ్రిటీష్ ఆంధ్రము పూసపాటి ఆనందగజపతుల వలననే ప్రత్యేకరాష్ట్రముగ ఏర్పడగలదని ఆంధ్రులందరూ ఆశించారు.

కాని ఇటీవల నడచిన రెండు విషయాలు ఈ ఆశయం సాఫల్యం పొందదేమో అనే అనుమానాన్ని కలిగించాయి.

ఆ రెండు విషయాలు ఏమిటంటారా?

ఒకటి—

విజయానంద గజపతి లోగడ వాగ్దానంచేసినట్లు ఫిబ్రవరిలో ఆంధ్రదేశ సంచారం చేయక పోవడము.

ఆంధ్రరాష్ట్రం

రెండు—

ప్రత్యేకాంధ్రరాష్ట్ర సిద్ధ్యుద్యమానికి టార్చ్‌బేరర్ ప్రాయులై వుండిన రాజాజీ వియ్యంకులు గాంధీజీ ఇటీవల కాశీ వెళ్ళినప్పుడు విజయనగరముని దర్శించి ఆంధ్రరాష్ట్ర విషయమై అంత పట్టుదలగా పని చేయవద్దని సలహా ఇచ్చాడనే వదంతి వ్యాపించివుండడము.

ఈ రెండు విషయాలు విజయానందుని ఆంధ్రరాష్ట్రోద్యమంపట్ల నిరుత్సాహిని చేశాయేమో అనే అనుమానాన్ని కలిగించాయి.

మార్చి 9-వ తేదీని విజయానంద గజపతి బెజవాడలో ఇచ్చిన ఉపన్యాసం ఈ అనుమానాన్ని పోగొట్టి ఆంధ్రులకు క్రొత్తగా కాంక్షోత్సాహాన్ని ప్రసాదించింది.

శ్రీ చిత్రభాను సంవత్సరము
ఆంధ్రభూమి ప్రకటనకర్తలకు, పాఠకులకు
శుభప్రదము, సుఖప్రదము అగునట్లుచేయ
పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

వేపేరి, మదరాసు. 17-3-1942.

సంపాదకుడు.

ఆ ఉపన్యాససారం స్మరణీయమువుంది.

"మూడు కోట్ల మంది ఆంధ్రులు ఇరవై ఏళ్లుగా ప్రత్యేక రాష్ట్రంకోసం ఆందోళన చేస్తూ వుండికూడా విఫలులు కావడం విషాదకర విషయం.


ఇందుకు ముఖ్యకారణం— వారి ఆందోళన ఎంతసేపూ సభావేదికలచుట్టూ పరిభ్రమిస్తూ కార్యాచరణస్థితిని అందకపోవడమే.

ఇకమీద స్థితి అట్టిదిగా వుండకూడదు. ఆంధ్రులు అస్తమానూ ఆంధ్రరాష్ట్రాన్నిగురించి, ఆంధ్ర శాసన సభలనుగురించి, ఆంధ్ర మంత్రాంగాన్ని గురించి, ఆంధ్రా బడ్జెట్టునుగురించి తలపోస్తూ వుండాలి. సిద్ధసంకల్పులు అయ్యేవరకు ఆందోళననుంచి చ్యుతులు కాకూడదు. ఆంధ్రులలో అన్ని కక్షులవారు ఆంధ్రరాష్ట్రాన్నిగురించే పరిశ్రమించాలి.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాయలసీమవాసులు వ్యతిరేకులనే వాదం నమ్మరానిది. సర్కారు ఆంధ్రులమీద వారికి కొన్ని ఫిర్యాదులు వున్నమాట నిజమే. సర్కారు, రాయలసీమ వైమనస్యాలు తొలగించడానికి నేను కొద్దిరోజులలో ఆంధ్రదేశయాత్ర చేయనున్నాను.

మద్రాసు కుటుంబంలో తాము జ్యేష్ఠసోదరులమని తమిళులు అనుకుంటే నేను దానికి అభ్యంతర పెట్టను. కాని కనిష్ఠసోదరుల హక్కును వారు నిరాకరించకూడదు. మదరాసు కోస్తాలో ఈనాడు తమిళ, ఆంధ్ర సామరస్యం ముఖ్యమై వుండడం విచారకరమైవుంది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తాము ఎంతమాత్రమూ అడ్డురామని తమిళులు నేడు కరారుచేయవలసి వుంది.

బ్రిటిష్ ప్రభుత్వానికి, కాంగ్రెస్కు కొద్దిరోజులలో రాజీజరిగి కొత్త రాజ్యాంగం ఏర్పడే సూచ



N.B. Exhibitors in Andhra Dts., Ceded Dts., & Nizam's Dominions will please Correspond with our Sub Distributors CHAMRIA TALKIE DISTRIBUTORS, Madras, Bezwada & Secunderabad

ఆంధ్రరమణీమణులు భా-౧

ఇందు—కాకతీయాంధ్రసామ్రాజ్యసింహాసన మధిరోహించి జనరంజకముగ, శత్రుభయంకరముగ రాజ్యమేలిన రుద్రమ్మ; ధరణికోట సింగపురీరి నెక్కి అసామాన్యముగ రాజ్యచక్రము త్రిప్పిన గణపమ్మ; ఆంధ్రదేశమున ఆడుదియై పుట్టిన మంత్రిరాక్షసుని అపరావతారముగా నాయకురాలను బిరుదుగాంచిన పలనాటి నాగమ్మ; కౌగిలిలోనున్న భర్తను దీవించి కరవాలమొసగి కదనరంగమునకంపిన మాంచాల; ప్రజారంజకముగ పెద్దాపుర సంస్థానమును పాలించి తురక ఫౌజుదారుని బారి పడకుండ జోహారొనర్చిన అభిమానస్వరూప రాగమ్మ; ఆమె చేతులనుండి ఆమె మనుమని ఏడు మాసముల కసుగందుని గ్రహించి పంచకరపాట్లుపడి అరసి రక్షించిన స్వామిభక్తిపరాయణ మహాలక్ష్మమ్మ; పతియగు రాయజగపతితో సహగమన మొనర్చుచు పతి విరోధియగు ఆనందరాజునకు తిరుగని శాపమిచ్చిన మహాపతివ్రతాతిలకమగు సీతమ్మ; రాణివాసపు స్త్రీలందఱకంటె ముందుగాం దాను కత్తి కెరయై మానమెఱిగిన స్త్రీత్వమునకు మొదలి పేరైన బొబ్బిలిరాణి మల్లమ్మ; నిండు చూలాలయ్యు మానసంరక్షణార్థమై నిజప్రాణముల ఖడ్గమున కెరచేసిన రమణమ్మ—వీరలఅగణ్యచరితలు ఆంధ్రాభిమానముతో ప్రస్తరింపఁబడినవి.

2-వ కూర్పు. 112 పుటలు. దళసరి కాగితములు.

పోస్టుఖర్చులు ప్రత్యేకము. ప్రతి 1-కి అ 8.

ఆంధ్రరమణీమణులు భా-౨

ఇందు—రణరంగమున వీరవిహారము విరమించి యింటికి వచ్చిన పతికి వీరసందేశమిచ్చి తిరిగి కదనభూమికి పంపి అతనికి వీరస్వర్గమిప్పించిన ఆంధ్ర వీరపత్ని చానమ్మ- మానముకో అను, మాటవాసికో అను తన్ను తాను పొడుచుకొని చనిపోయిన తంజావూరి తెనుగురాణి రాజగోపాలమ్మ- యీ రాజగోపాలమ్మ మనుమని చెంగమలదాసుని విక్రాంతిసమయమున అరసి రక్షించి తన ప్రభుభక్తిని ప్రకటించిన దాది - మధుర ఆంధ్రనాయక రాజ్యపాలనమును మహోన్నతముగ సాగించి దానవిరతిని, ఆంధ్రభాషాభిమానమును అతిశయముగ ప్రదర్శించిన మంగమ్మ- చాందాసాహేబు మోసమునకు గుఱియైన మీనాక్షి- పథ్యముముట్టని పచ్చి బాలెంతరాలయ్యు తన సహగమనోద్యోగము సెలవేరకపోగా పన్నిరుత్రాగి ప్రాణములు విడిచిన పతిప్రాణ ముత్తమ్మ ప్రజోపయోగమునకై శిశుసహితముగ బలివోయిన సంగమ్మ వీరల పవిత్రచరిత్రలు గలవు.

దళసరి కాగితములు. 100 పుటలు.

పోస్టుఖర్చులు ప్రత్యేకము. ప్రతి 1-కి అ 8.

కేయూరబాహుచరిత్ర

శిల్పము మెరయ మంచనమహాకవి రచియించిన కేయూరబాహుచరిత్ర అను పద్యకావ్యమును ఆధారముగ తీసికొని తేట తెనుగు వచనమున జనసామాన్యముకొఱకు వ్రాయబడినది. పెండ్లాడినవానిని సార్వభౌమునిగా జేయు వరమునొందిన మృగాంకావళియను నొక రాజకన్యను కేయూరబాహుఁడను రాజునకు నతని ధర్మపత్నిచే భాగురాయణుడను నాతని మంత్రి నిజబుద్ధిబలమున వివాహము చేయించిన వృత్తాంత మిందలి ప్రధానకథ. నడుమ నడుమ చక్కని నీతికథలు పెక్కులు గలవు.

గ్లేజు కాగితములు. 90 పుటలు.

పోస్టుఖర్చులు ప్రత్యేకము. ప్రతి 1-కి అ 8.

ఆంధ్రరాజభక్తులు

రాజభక్తి యనునది దేశభక్తికి పర్యాయపదముగా రాణించుచుండిన ఆంధ్రదేశపు స్వతంత్రయుగ చరిత్రలలో రాణించు రాజభక్తిశిఖామణులగు విశ్వనాథనాయఁడు, యాచమనాయుడు, అబ్దుర్ రజాక్ లారీ, కరిబసవస్వామి, తిక్కన మంత్రి, మహాలక్ష్మమ్మ, పాపారాయుడు, హనుమప్ప నాయుడు అను ఎనమండుగురి చరిత్రలను కీర్తించు గ్రంథము.

గ్లేజు కాగితములు. 104 పుటలు.

పోస్టుఖర్చులు ప్రత్యేకము. ప్రతి 1-కి అ 8.

రావుసాహేబు, గోటేటి
జోగిరాజు పంతులు

వ్యవసాయ విజ్ఞానమును ప్రజలకు విరివిగా
పంచిపెట్టుచున్న ఉచితజ్ఞుడు.

వ్యవసాయ శాఖలోని తమ పాండిత్యమును, అనుభవమును ఆంధ్రాభ్యుదయమునకు వినియోగించుచున్న ఆంధ్రపుత్రులలో రావుసాహేబు శ్రీ గోటేటి జోగిరాజు పంతులుగారు మేటి.

వారు తారణ ఆశ్వయుజ శుద్ధదశమి (29-9-1884) నాడు పడమటి గోదావరిజిల్లాలోని బల్లిపాడు గ్రామమున జన్మించిరి.

బాల్యము, విద్యాభ్యాసము చాలవరకు ఏలూరునందు గడచెను; తండ్రిగారగు వెంకటశివరావుగారచట మొదటి తరగతి ప్లీడరుగ నుండిరి.

1899 లో మెట్రిక్యులేషన్ పరీక్షలో మొదటితరగతియందు కృతార్థత నొందిరి.

1900 నుంచి 1903 వరకు అనారోగ్యతవలన విశ్రాంతి తీసికొనిరి.

1901 లో కట్నరహితముగ వివాహము చేసికొనిరి.

1903 లో ఏడునెల లొక పాఠశాలయందు 15 రూపాయల వేతనముపై ఉపాధ్యాయత్వము వహించిరి.

1904 - 6 లో సైదాపేట వ్యవసాయ కళాశాలలో విద్యాభ్యాసముచేసి మొదటివారుగ డిప్లొమపొంది రాబర్సన్ బంగారు పతకమును బడసిరి. ప్రిన్స్ పోటీపందెములలో గెలుపొంది వెండిగిన్నెను బహుమతిగాంచిరి. గవర్నమెంటువారు పూచీపడియిచ్చు ఉద్యోగమును తలిదండ్రుల యకాల మరణము వలనను, కుటుంబ వ్యవహారములు పైబడుటచేతను నిరాకరింపవలసి వచ్చెను.

1907-14 లో పీఠికాపురాధీశ్వరుని స్వంత శైరీమీద 75 రూపాయల వేతనమున సూపరింటెంటుగ పనిచేసిరి.

ఆసందర్భములో వారు అనేక అభివృద్ధి కార్యములతోబాటు పిఠాపురపు కోటలో నొక యుద్యానవనమును నిర్మించి, ఉద్యానవన కృషియం దనుభవమును గడించిరి.

గడించిన యనుభవమును దెలుపుచు వ్యాసములు, గ్రంథములు వ్రాసిరి.

విజ్ఞానచంద్రికా మండలివారిచే ప్రచురింపబడిన వ్యవసాయశాస్త్రము -- రెండుభాగములు; స్వయముగ ప్రచురించిన వ్యవసాయ విషయములు, ఉద్యానకృషి ప్రథమపాఠములు అను వారి పుస్తకములు ఈ కాలమున రచియించినవే.

అటుపిమ్మట వారు తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాల సంఘము ఏర్పాటుచేసిన వ్యవసాయ పశు ప్రదర్శనములలో పాల్గొనిరి.

1914-16 లో చెన్నపురి నగల వర్తకులుగ నుండిన టి. ఆర్. టాకర్ అండు సన్సువారి శైరీలపై 150 రూపాయల వేతనముమీద మేనేజరుగ పనిచేసిరి.

అటుపిమ్మట 1916-19 లో విజయనగరము సంస్థానమున ట్రస్టీకి వ్యవసాయక సహాయోద్యోగిగ 150 రూపాయల వేతనముపై పనిచేసిరి.

ఆ సందర్భములో వ్యవసాయమును గురించి ఎస్టేటు ఉద్యోగులకు నేర్పిన పాఠములను 'వ్యవసాయశాస్త్ర ప్రథమపాఠము'లను పేర ప్రచురింపజేసిరి.

సరుగుడు తోటలను పెంచుటలో గడించిన యనుభవమునుకూడ గ్రంథస్థము చేసిరి. ఇది తరువాత గవర్నమెంటు వ్యవసాయశాఖచే ఎనభైరెండో బుల్లెటిన్ రూపమున బ్రచురింపబడినది.

ఆమీద శ్రీవారు 1920-29 సామర్లకోటలోని గవర్నమెంటు వ్యవసాయ పరిశోధనాస్థానమున మేనేజరుగ 150 రూపాయలతో ప్రారంభించి 250 రూపాయలవరకు పెరిగిన వేతనములో పనిచేసిరి.

ఇచట నున్నప్పుడే వారు వరి, చెరుకు, అరటి మొదలగు సస్యములను గురించి కృషీవలుర కుపయుక్తములుగ బరిగణించిన పరిశోధనలు చేసినారు.

పరిశోధనా ఫలితములను కృషీవలులకు సులభగోచర మగుటకుగాను ఏడెకరములను దర్శకక్షేత్రముగ బ్రత్యేకించి, ఆ యెనిమిదేండ్లు సగటున సాలు 1 కి

రు 1200 ల చొప్పున నికరలాభమును గనబరచినారు.

పరిశోధనా ఫలితములను ప్రజలకు వెల్లడించుటకుగాను, 82 ముఖ్య విషయములను దెలుపు పత్రము నొకదానిని; అరటితోటలను, మామిడి తోటలను పెంచుటను గురించి వేరియొక చిన్న పుస్తకమును వ్యవసాయశాఖ వారిచే ప్రచురింపజేసినారు. పత్రికల కనేక వ్యాసములను వ్రాసినారు.

అనారోగ్యముకలన కొంతకాలము వైద్యులచేతులలోబడి ఉపయోగము తగా గానక పోవుటవలన నాహారశాస్త్ర విషయములందు కొంత జ్ఞానమును సంపాదించి పాలు, మజ్జిగ, పండ్లు, వేరుశనగ గింజలు, తవుడు మొదలగువాని నాహారముగ గొని యారోగ్యమును బాగుపరచుకొని ఆహారవిషయములను గురించిన పరిశోధన గావించినారు. ఈ విషయముపై పిమ్మట భారతిలో పరివ్యాసములు వ్రాసినారు.

1925-26-వ సంవత్సరములలో 13 నెలలు సెలవుదీసికొని ఆదివరకు కొండెవరము (పిఠాపురము చెంత) గ్రామమున సంపాదింపబడియుండిన భూమిలో నొక కుటీరమున నివసించుచు ఫలాహారము నొసగగల తోటను పెంచినారు.

1929-39 లలో గంజాం, విశాఖపట్టణపు జిల్లాలకు వ్యవసాయాధికారిగా 250-25-800 రూపాయల వేతనమున పనిచేసిరి. అప్పట్టున వారి మకాము విశాఖపట్టణము.

వ్యవసాయదారుల యార్థికస్థితి పరిశీలన కావించి 12 గ్రామములందలి పరిస్థితులను గురించి ఆంధ్ర విశ్వవిద్యాలయమువారి యాజమాన్యమున ఉపన్యాసములనిచ్చిరి. వ్యవసాయశాఖవారిచే ఆ ఉపన్యాసములు బుల్లెటిన్ రూపమున ప్రకటింపబడెను.



సారథి 'పత్ని'లో జైనసన్యాసిని కౌంతి.

పది, పదిహేను గ్రామములకు యాసక్తితో బనిచేయు ప్రచారకుని ఒకొక్కని నియమింపగలుగుచో 5 లేక 10 సంవత్సరములలో నా గ్రామములందు ప్రజలలో నుద్బోధము గలిగించి వారల నభివృద్ధికి దేగలుగు నను నాశయముతో, ప్రచారకుని జీవన భృతిని వడ్డీరూపమున నొసగుటకు, తండ్రిగారగు గోటేటి వెంకటశివరావుగారి స్మారక చిహ్నముగ పదివేల రూపాయల నిధి నొకదాని నేర్పాటుజేసి, తూర్పుగోదావరి జిల్లాలో కొండెవరం కేంద్రమున మొదట పని ప్రారంభించుచకటుల జేయుటకుగాను, ఒక ధర్మకర్తృ సంఘము నేర్పాటుజేసిరి.

1939-వ సంవత్సరమున 475 రూపాయల వేతనముపై నుండగ నేబదియైదేండ్లు వయసు పూర్తియగుటచే 142 రూపాయల పెన్షన్‌పై విరామము ప్రారంభమాయెను.

ఈ విరామకాలమున శ్రీవారు స్వయంపోషక కృష్యాశ్రమమును స్థాపించిరి.

సుమారు 36 సంవత్సరములుగ గడించిన వ్యవసాయానుభవమును పుస్తకరూపమున వెల్లడించుటకుగాను, ఒక ముద్రాలయమును నెలకొల్పి యందింత వరకు పండ్లు మున్నగు ఆరు గ్రంథములు ప్రచురించిరి. ఇందు రెండు పునర్ముద్రణములు.

గ్రామోద్ధరణ పత్రికా సంపాదకత్వము కూడ వహించివున్నారు.

మార్చిలో విడుదల

రూపవాణీవారి

సర్వాంగ శోభితమగు

సాంఘిక చిత్రం

కథ :

నిరంజన్ పాల్

కవులు :

బలిజేపల్లి

సుందరాచారి

సంగీతం :

దివాకర్ రావు

కె, అప్పు

కెమెరా :

బి. సి మిత్రా

సౌండ్ :

దిన్షా తెహరానీ

నటీనటులు :

రామకృష్ణారావు
సుబ్బారావు చౌదరి
రామలింగేశ్వరరావు
చలపతిరావు
నటేశయ్య
ఆచార్
సుబ్రహ్మణ్యకుమారి
రమాదేవి
సావిత్రీదేవి
కె. వి. రాజు



Sole Distributors :

SWASTIK FILM EXCHANGE, Subedar Chatram Road, Bangalore City.

తేనె ఉపయోగం

మందుమాత్రమే కాదు — మంచి ఆహారం కూడా —
పళ్లను నిలవవుంచుతుంది — దేనినీ కుళ్లనీయదు —

తేనె మందుమాత్రమే కాదు. అది మంచి ఆహారంకూడా.

తేనె ఉపయోగం మన పూర్వీకులకు బాగా తెలుసు. పంచదార ఉపయోగించవలసిన మందుల్లో అన్నిటిలో వారు తేనె వాడేవారు. వారికి పంచదార వాడకం అంతగా తెలియదని చెప్పినా చెప్పవచ్చు.

మందుల్లో

మందుల్లో తేనెవాడకం ఎప్పుడు ప్రారంభమైనదో సూటిగా చెప్పడం కష్టం.

ఇంగ్లండులో శాగ్జనుల కాలంలో మందుల్లో తేనెవాడకం ప్రారంభింపబడిందని అశేష చంద్రబాసు (బి.ఏ) అనే వారు 'లిబర్టీ' పత్రికలో వ్రాస్తున్నారు. శాగ్జనులకాలంనుంచే ఇంగ్లండులో మందుల్లో తేనెవాడకం విస్తరించి వుంటుంది.

ప్రపంచంలో ఏ దేశంలోకాని మన దేశంలోఅంత విరివిగా తేనె యొక్క ఔషధోపయోగం గుర్తింపబడలేదని చేయెత్తి చెప్పవచ్చు.

హిందూదేశంలో ప్రతిగృహంలోనూ తేనె జాగ్రత్తచేయబడి వుంటుంది. పెద్దవాళ్ళకు పడిశం పట్టినప్పుడు, పిన్నవాళ్ళకు జలుబు చేసినప్పుడు తేనె విరివిగా వాడబడుతూ వుంటుంది. ఆయుర్వేద వైద్యులు ఇచ్చే పెక్కు మందులకు తేనె అనుపానమై వుంటుంది.

వాత, శ్లేష్మవ్యాధుల్లో ఇచ్చే అనేకమైన ఆయుర్వేదౌషధాల్లో తేనె బాగా కలుస్తుంది. లేహ్యాలు, అవలేహ్యాలు మొదలుగున్న శాస్త్రీయ ఆయుర్వేద ఔషధాలలో తేనె ఒక ముఖ్యవస్తువై వుంటుంది.

తేనెరకాలు

పద్మ పుష్పసంబంధమైన తేనె యొక్క ఉపయోగం అత్యంత ప్రాచీన కాలంనుంచి భారతీయులకు తెలుసు. కంటిలోని పొరలు ముసుగువానిని కోసివేసి నేత్రవ్యాధుల్ని తగ్గించడంలో పద్మపుష్పసంబంధమైన తేనె అమోఘమైనది.

వంగదేశంలోని షిల్లాంగు ప్రాంతమందు దొరికే నారింజపుష్ప సంబంధమైన తేనె సువాసనకు పేనుమిగిలిందని అశేష చంద్రబాసు (బి.ఏ) వ్రాస్తున్నారు.

రకరకాల తేనెటీగలు సంగ్రహించిన రకరకాల తేనెయొక్క రకరకాల గుణాల్నిగురించి ప్రాచీనాయుర్వేద గ్రంథకర్తలు విశేషంగా ప్రస్తరించి వున్నారు.

పాతతేనె, కొత్తతేనె కూడా మంచి పుష్టిని ఇచ్చే గుణాల్ని కలిగి వుంటాయి.

శరీరస్థౌల్యాన్ని తగ్గించడానికి పాతతేనె పెట్టిందిపేరు. లావుపాటివాళ్ళందరూ రొట్టెలో తేనె వేసుకుని తినడం చాలా ఉపకారకంగా వుంటుంది.

పుష్టిదము

తేనె బాగా పుష్టినిచ్చే పదార్థము. ఉత్తరహిందూదేశంలోని పురిటి బిడ్డలకు అదే ప్రధానమైన ఆహారము. శిశువులకు తేనె పుష్టిని ఇయ్యడమేకాకుండా వారికి మలబద్ధంలేకుండా చేస్తుంది. శిశువులకు మలవిసర్జనసరిగ్గా అవుతూ వారి మలకోశం సుస్థితిలో వుండడం చాలాముఖ్యం కదా!

చనుబాలతోబాటు శిశువులకు తేనెకూడా ఇస్తూవుండడం చాలా మంచిది. అది వారికి పుష్టిని ఇచ్చి మలప్రవృత్తిని సజావుపరుస్తుంది.

తేనెలో కార్బొహైడ్రేట్‌లు విస్తరించివున్నాయి. అందులో ఐదింట నాలుగువంతులు కార్బొహైడ్రేట్‌లే. మిగతా ఒకవంతున్నూ కొద్దిగా ప్రొటీన్‌లతో కూడిన నీరు.

తేనెను పృథక్కరణంచేసి పరిశోధించగా అందులో ద్రాక్షసంబంధమైన మధురపదార్థము, చెఱుకు సంబంధమైన మధురపదార్థము, ఫలసంబంధమైన మధురపదార్థము విస్తరించివున్నట్లు కనుగొనబడింది.

తేనెలో ఇంకా వున్న పదార్థాలు ఏమిటంటే: కొంచెం జిగురు పదార్థం, పలుచనిబంక, కొద్దిగా నీరు, మైనము, కొన్ని సూనెలు, కొన్ని రంగుపదార్థాలు, సూక్ష్మం

శాల్లో కొన్ని లోహపదార్థాలు, కొన్ని పుప్పొడి కణాలు.

గృహ వైద్యంలో

అల్లోపతిక్ వైద్యులుకూడా తేనెను విరివిగా వాడతారు. నోటి పుండ్లలో, కంఠరోగాలలో, మొండి వ్రణాలలో తేనెను చికిత్సకు ఉపయోగిస్తారు. అన్నివిధాలయిన దగ్గుల్లోనూ తేనె వాడతారు. శ్లేష్మాన్ని తెగగోసి కళ్ళెగా బయలు వెడలించడంలో తేనెనుమించింది లేదు.

చిన్నపిల్లల దగ్గు, పడిశాలలో తేనె చాలా మంచిదని ఈ వరకే చెప్పివున్నాము. ఈ రోగాలలో తేనెను తులసి ఆకుల రసంలో కలిపి కాని, నెమలి ఈకల మాడ్చిన మసిలో కలిపి కాని ఇస్తారు.

చెమటపట్టిస్తుంది

తేనెలో ఇంకా ఎన్నో మంచి గుణాలు వున్నాయి.

తత్వాన్ని సౌమ్యపరచడంలో తేనె సాటిలేనిది నోరు పెళార్చుకు పోవడాన్ని, నాలిక బెరడు కట్టడాన్ని, కంఠం ఎండుగా వుండడాన్ని తగ్గించడానికి తేనెను విడిగా కాని, ఇతరమందులతో కలిపి కాని ఇస్తారు.

గొంతులో రక్తము గడ్డకట్టుట మొదలయిన స్థితుల్లోకూడా తేనె వాడడం మంచిది. అందువల్ల కంఠద్రవాలు బాగా ఊరతాయి.

దేనినైనా శుచిగా వుంచడంలో తేనె సాటి లేనిది. కంఠాన్ని, నోటిని శుచిగా వుంచడం కోసమని వాడే ద్రవపదార్థాల్లో తేనె ఉపయోగిస్తారు.

తేనె బాగా చెమటపట్టిస్తుంది. నోరు, కంఠము మున్నగు అవయవాల పైచర్మాల్ని చల్లపరుస్తూ సౌమ్యస్థితిలో వుంచేగుణం తేనె వద్ద బాగా వుంది.

మందుమాకుల చేదు మున్నగు వానిని తగ్గించి వానిని తినదగినవిగా చేయడానికి తేనెను అనుపానంగా వాడతారు.

పళ్ళ నిలవ

తేనెలో వేస్తే పళ్లు మొదలయినవి చిరకాలం నిలవవుంటాయి. సర్ జార్జి వాట్ తాను రచించిన 'కమర్షియల్ ప్రాడక్ట్స్ ఆఫ్ ఇండియా' అనే గ్రంథంలో ఖాసియా కొండలలోని కొన్ని జాతులవారు తిమశవాల్ని తేనెలోముంచి నిలవ వుంచుతారని వ్రాశాడు. తేనెలో గల ఈ నిలవవుంచే గుణాన్ని పూర్వపు ఈజిప్షియనులు కూడా ఎరుగుదురు. దేన్నైనా కుళ్ళిపోకుండా వుంచ తలుచుకుంటే తేనెను వుపయోగించేవారు.

తమపట్టులోని తేనె చెడిపోకుండా నిలవవుంచే ఒక విచిత్రమైన శక్తి తేనెటీగలకు వుంది. తేనెటీగ కాటు విషపూరితంకదా! తేనెను గదుల్లో భద్రపరచకపూర్వం ఈగలు తమ విషాన్ని కొంచెం తేనెలోకి ఎక్కిస్తాయి. ఈ విషంవల్లే తేనెకు దేనినైనా కుళ్ళకుండానిలవ వుంచే గుణం వచ్చిందంటారు.

మనదేశంలో తేనెటీగల పరిశ్రమ బాగా విస్తరించలేదు. ఐనా మనదేశంలో తేనెకు కొరవలేదు. కొండలమీద, అడవుల్లో, తోటల్లో, దొడ్లలో తేనెపట్టులు నిండాటివుంటాయి.

తేనె విషం

తేనె ఒక్కొక్కప్పుడు విషమవుతుంది. విషపూరితమైన తేనె తినడంవల్ల తన సేన సేనంతా బాధపడ్డట్లు జెనోఫన్ తన 'రిట్రీట్ ఆఫ్ ది టెన్ థవుజండ్' అనే గ్రంథంలో వ్రాసివున్నాడు.

మంచితేనెను ఉపయోగించడంలో మనం శ్రద్ధవహించాలి. సాధ్యమైనంతవరకు మామూలు బజారు తేనెను ఉపయోగించకుండా వుండడం మంచిది.

మంచితేనె తేలికరంగులో వుంటుంది. గాజువలె అవతలనుంచి ఇవతలకు కనిపిస్తూ వుంటుంది.

మైనము

తేనెకు సంబంధించిన వస్తువులలో మైనం ఒకటి. మామూలు మైనం మలామాల్లో, పలాస్త్రిల్లో, సబ్బుల్లో, కొన్నిమందుల్లో వినియోగిత మవుతుంది.

ఈ మైనంలో సున్నితమైన దానిని ప్రొపొలిసైన్ అంటారు. తన పట్టులోని గదుల గోడల్ని బాగుచేయడనికి తేనెటీగలు ఉపయోగించే ప్రొపొలిస్ అనే పదార్థాన్నుండి ఇది తయారుచేయబడుతుంది. ఇది అన్నిరకాల క్రిముల్ని సంహరించడంలో అమోఘంగా వుంటుందని అనుభవజ్ఞులు చెబుతారు

ఆస్ట్రేలియా ఆదిమవాసులు

వారు ఉదారస్వభావులు —

వారికి శక్తిసామర్థ్యాలు, ధైర్యసాహసాలు వున్నాయి —

వారు సత్యసంధులు —

[illegible]

యుద్ధజ్వాలలు దావానలంలాగున ఆస్ట్రేలియాఖండమును ఆవరించుకొంటున్నాయి. ఆస్ట్రేలియా నేడు బ్రిటిష్‌జాతీయుల వలసరాజ్యముగా వుంది.

ఆ దేశంలో యితరజాతీయులు కాలుపెట్టడానికి గూడా వీల్లేకుండా చట్టం తెచ్చేశారు. కాని కొంప మునుగుకుంటు వున్న సమయంలో రక్షించుకోవడానికి అన్యులను ఆశ్రయించవలసిన అవశ్యకత వచ్చింది కనుక ఆ చట్టమును తాత్కాలికంగా సడలించుకొన్నామని కర్టిన్ ప్రధాని ఈమధ్య ప్రకటించారు.

అది అందరికీ ముదావహమైన వార్తే కాని ఆస్ట్రేలియా ఆదిమవాసులు అనేవారు ఒకరు ఉన్నారన్న విషయమే చాలామందికి తెలియదు. అది ఎంత నిర్జనప్రదేశం అయినా ఇంగ్లీషువారికి పూర్వం ఆస్ట్రేలియాలో కూడా జనంవున్నారు వారిని అడవిజాతులవారని పిలుస్తూ వున్నారు. వారు నల్ల జాతులు.

నేటి తెల్ల జాతులకన్నా ఆనాటి అడవిజాతులవద్దనే దయార్ద్రస్వాంతం, సౌభ్రాతృత్వం వుందేమో అని నా ఉద్దేశం ఉద్దేశమే కాదు నిశ్చయం కూడాను. ఆ అడవిజాతులవారి సహనశక్తివల్లనే తెల్లవారు ఆస్ట్రేలియాలో కాలూనగలిగినారు.

నేటికికూడా ఆ అడవిజాతులను ఆ ఉదారభావము వీడలేదు. వారు రాజభక్తి ధురంధరులు, అతిథిసత్కారములో అగ్రగణ్యులు. కాని ఎదటివారిని సాధారణంగా నమ్మరు. నమ్మారా శరీరం కోసి అయినా యిస్తారు. అంతవిశ్వాసం!

తము నమ్మినవాడు తాగుబోతైనా, ఎంత నికృష్టజీవిఅయినా అతడు ఆపదలో చిక్కుకున్న సమయంలో వంటరిగా విడిచి పారిపోరు ఆస్ట్రేలియా ఆదిమనివాసు.

వారు అడవులలో నివసించుటచేత తమ కుటుంబాలకు స్నేహితులకు ఆపదలురావడం తరచుగా కలుగుతూ వుంటుంది.

పండుగా పబ్బంవస్తే ఆ ప్రాంతాలలో వున్నవారంతా ఒకచోట చేరి కులాసాగా పండగ చేసుకొంటారు. ఎంతటి వుదారభావులో వారికి అంతటి శక్తిసంపదవుంది. అంతటి శక్తిసంపద మనోధైర్యము సంపాదించటానికి ఆస్ట్రేలియా వాతావరణం కొంత సహాయం చేసిందనాలి. ఆకొండజాతులలోనే ఒక జాతికీ, యింకోజాతికీ కలిగే సంఘర్షణలు కొంతవరకూ వారిని ధైర్యోపజీవులుగా చేసాయి.

బలిష్ఠంగా, పొడుగ్గా వుంటారు ఆ అడవిజాతులవారు. భీకరంగా కనిపిస్తారు కాని అంత ప్రమాదం కలిగించేవారు కారు. ఎంత నిర్భీతచేతస్కులో అంతటి సత్యసంధులు. ప్రాణంపోయినా అబద్ధం ఆడటానికి జంకుతారు.

ఈ అడవిజాతులలో కొందరు నగరాలలో నివసించడానికి కాని, నలుగురితో మాట్లాడటానికి కాని అసహ్యించుకుంటారు. వంటరితనం వారికి చాలాయిష్టం. వంటరిగా వుండలేకపోతే సమీపంలోవున్న ఏదో కల్లుదుకాణానికి వెళ్ళి తప్ప త్రాగేస్తారు. మత్తు తీరేలోపున యింటికి చేరుకుంటారు. త్రాగుడి నొకవ్యసనంగా చూడరు ఆస్ట్రేలియా ఆదిమవాసులు.

భాషా దాస్యం

లోకసత్యాలు: ౨.

[మదరాసులో, ఆదివారం సాయంకాలం నాలుగు గంటలవేళ బస్సులో. వర్షంజోరుగా కురువకపోయినా వల్లభాచార్యులుగారి నోటి తుంపరలాగా ప్రొద్దుటినుంచీ ఒకేమాదిరిగా సన్నటి జల్లు పడుతూ ఉంటుంది. బస్సులో ఒక మూల ఒక ఆంగ్లో ఇండియన్ స్త్రీ సిగరెట్ కాలుస్తూంటుంది. ముప్ఫై సంవత్సరాలుంటాయిగాని, శరీరం ఒడలివ్వడంవల్ల అధమం యాభైసంవత్సరాలున్నట్లు కనిపిస్తుంది! మొహంమీదా, చేతులకూ అరచేతి మందాన ఫేస్‌పౌడరు యిత్యాదులు మెత్తినా, అక్కడా అక్కడా అదోకరకమైన నల్లటి మచ్చలు తొంగి చూస్తూనే ఉంటాయి!

బస్సులో యింకోమూల ఇద్దరు కాలేజీ కుర్రవాళ్లు—తమిళసోదరులు—కూర్చుని ఉంటారు. వారిలో ఒకడు గుప్పెట్లోని సిగరెట్టును కండక్టరు చూడకుండా పీలుస్తూంటాడు.

మరోప్రక్క శర్మ, శాస్త్రి, రావు కూర్చుని ఉంటారు. ఇంకా కొంతమంది బస్సులో కూర్చుని ఉంటారు.

సిగరెట్ కాలుస్తున్న ఆంగ్లో ఇండియన్ స్త్రీని కండక్టరుచూసి, ఒకటి రెండుసార్లు 'బస్సులో ధూమపానం చేయరా'దని చెప్పడానికి అందాకా వెళ్ళికూడా, మళ్ళీ ధైర్యంచాలక వచ్చి బస్సు రెండోచివర నిల్చుని ఉంటాడు.

చెకింగ్ ఇన్‌స్పెక్టరు బస్సులో ఎక్కగానే, యధేచ్ఛగా సిగరెట్ పీలుస్తున్న ఆంగ్లో ఇండియన్ స్త్రీ కనపిస్తుంది.]

బస్ ఇన్‌స్పెక్టరు:

(ఇంగ్లీషులో) అమ్మా! బస్సులో పొగ త్రాగరాదండి.

ఆంగ్లో ఇండియన్ స్త్రీ:

(ఇంగ్లీషులోనే—నిర్లక్ష్యంగా) అల్లాగా! పరవాలేదు (తాపీగా కాలుస్తూనే ఉంటుంది)

బస్ ఇన్‌స్పెక్టరు:

అల్లా వీలుకాదండి. బస్సులో పొగత్రాగరాదని రూలు ఉన్నది. అంచేత మీరు ఆసిగరెట్‌ను వెంటనే పారవేయాలి.

ఆంగ్లో ఇండియన్ స్త్రీ:

(కొంచెం కోపంతో) నేను పారవేయను.

బస్ ఇన్‌స్పెక్టరు.

డ్రైవర్! బస్ ఆపు బస్‌లో జనాన్ని దింపేసి, ఈవిడగారిని పోలీసుస్టేషన్‌కి తీసుకుపద.

ఆంగ్లో ఇండియన్ స్త్రీ:

(చాలాకోపంతో) నీకు బుద్ధి ఉన్నదా' మగవాళ్లు బస్సులో సిగరెట్ కాలుస్తే ఊరుకుని, ఆడవాళ్లు ఆపనిచేస్తే యిల్లా బెదిరిస్తావా? బ్లడీ స్కౌండ్రల్!

[ఈమాటవినగానే కాలేజీస్టూడెంటు గుప్పెట్లోని సిగరెట్ చల్లగా బైటకు జారవిడుస్తాడు.]

బస్ ఇన్‌స్పెక్టరు:

ఏవమ్మాయ్! మాటలు మర్యాదగా రానియ్. మగవారైనా, ఆడవారైనా నాకు యీ విషయంలో ఒకటే (బస్సులో జనాన్ని ఒకసారి కలియచూసి) అయినా యిక్కడ ఎవరు కాలుస్తున్నారు!

ఆంగ్లో ఇండియన్ స్త్రీ;

ఎవరా? ఆస్టూడెంటు యిందాకట్నుంచీ కాలుస్తుంటే నువ్వు చూడలేదూ? బ్లడీ రోగ్!

బస్ ఇన్‌స్పెక్టరు.

అమ్మగో ఆమాటలే వద్దన్నా. నీ గొప్ప ఉంటే నీకేఉంటుంది. రోగ్, గీగ్ అన్నావంటే కథచాలాదూరం వెళ్తుంది జాగ్రత్త.

[స్టూడెంట్స్‌దగ్గరకువెళ్ళి చూస్తాడు: ఎవరూ సిగరెట్ కాలుస్తున్నట్లు లేదు. రావుని అడుగుతాడు ఇన్‌స్పెక్టరు 'ఈ స్టూడెంట్సులో ఎవరైనా సిగరెట్ కాల్చారా?' అని. ఒకతడు కాల్చాడని రావు చెప్తాడు.

ఆస్టూడెంటు తనకు తెలియక కాల్చానని చెప్పాడు.

కొంత సమాధానపర్చుకొని ఇన్‌స్పెక్టరు ఆస్త్రీదగ్గరకు మళ్ళీ వెళ్ళి మర్యాదగానే]

రచయిత:

భావరాజు

నరసింహారావు

బస్ ఇన్‌స్పెక్టరు :

నేను ఆకుర్రవాణ్ణు సిగరెట్ కాలుస్తూండగా చూడలేదు. లేకపోతే అప్పుడే చెప్పేవాణ్ణి. మీరు యిప్పుడైనా పారేయాలి.

ఆంగ్లోఇండియన్ స్త్రీ.

[ఆక్కడను పట్టలేక, చేసేదేమీలేక, సిగరెట్ బాగాపీల్చిపారేసి, పొగ ఇన్‌స్పెక్టరు మొహంమీదకు ఇంజన్ గొట్టామల్లే ఊదుతుంది. అంతటితో ఆపక —]

నేనెవర్నో తెలుసా ? బ్లడీ ఫూల్! (ధీమాగా) నీ అడ్రసు చెప్పు.

బస్ ఇన్‌స్పెక్టరు :

(ఎద్దేవగా) నువ్వెవరవో తెలియకేం ? నీకట్టూ, జుట్టూ, నీ ఒంటిమీద ఆ...మచ్చలూ, నువ్విందాకట్నుంచీ చేస్తున్న చేష్టలూ, వాగుతున్న వాగుడూ ... అన్నీ చెప్తూనే ఉన్నాయి, నువ్వు చాలా గౌరవమైన వంశానికి చెందినదానివనీ, చాలా మర్యాదగల జీవనం గడుపుతున్నావనీ. సిగ్గులేకండా, నీసంగతెవరికీ తెలియదని వాగుతున్నావూ ? ఇహ ఆపు ...డ్రైవర్! బస్సు పోనియ్!

ఆంగ్లోఇండియన్ స్త్రీ :

(మొహం కందగడ్డ చేసుకుని) బ్లడీయాస్! ఇంగ్లీషు సరిగ్గా మాట్లాడన్నాలేని వెధవ్వు — నువ్వు, ...నన్ను...అవమానపరుస్తావూ? బ్లడీ ఇడియట్! కమీషనర్‌తో చెప్పి, నీ అంతు కనుక్కుంటూనుండు. బ్లడీ రాస్కెల్!

సామెతల సృష్టి

ప్రజాసామాన్యానికి సామెతలంటే చాలా ఇష్టం. పూర్వం ప్రజాసామాన్యం విద్యాహీనమైవుండేది. అగుట వాక్కే వారి ప్రధాన భావవాహికగా వుండేది. ఆ కారణంచేత పూర్వపు ప్రజలు కొత్త సామెతలను కల్పించేవారుగా, పాత సామెతల్ని పరంపరగా పరిరక్షించేవారుగావుంటూ వుండిరి. వారి మనస్సులు వ్రాయడం, చదవడం అనే పనులచేత కలుషితములు కాక ఉపజ్ఞామహితములై వుండేవి. చదవడం, వ్రాయడంఅనే విద్య వ్యాపించిన తరువాత ప్రజాసామాన్యం కొత్తగా సామెతల్ని సృష్టించే శక్తిని కోలుపోయింది.

—*Andrew Guershoon.*

[బస్సు బయలుదేరకముందే ఆవిడ చరచరా దిగిపోతుంది. బస్సు కదలుతుంది.

ఇంగ్లీషు తనకు బాగా రాకపోయినందుకు గదా యీమాట అనిపించుకున్నాననే రోషంతోనూ, చిన్నప్పుడు బళ్ళోకి సరిగ్గా వెళ్ళి చదువుకోక పోతినిగదా అనే దిగులుతోనూ అల్లాగే ఉండిపోతాడు ఇన్‌స్పెక్టరు.

ఇంతలో ఎదురుగా ఇంకో బస్సు వస్తుంది. అతడు యీ బస్సుదిగి, అందులో ఎక్కుతాడు]

శర్మ :

రావ్వూ! నూతావ్వూ ఆ చివరి ముక్కలు విన్న తర్వాత ఇన్‌స్పెక్టరు మొహం ?

రావు :

చూడకేం! పాండురాజై పోయాడు!

శాస్త్రి :

పాపం! ఉద్యోగం పోతుందని దిగులుపడ్డాడు.

శర్మ :

నీ మొహం. ఇంత మాత్రంతో ఉద్యోగం ఊడదు. మహా చేస్తే ఒకరోజు సస్పెండు చేస్తారు. అతడి దిగులు అదికాదు— తనకు ఇంగ్లీషు బాగా రాకపోయిందే అని!

రావు :

ఏమో, ఆ వెధవ ముక్కలు రాకపోతే? పుట్టి మునిగిపోయింది గావల్ను!

శర్మ.

ఎందుకు...రావూ! ఆవిధంగా 'ఈ ప్రపంచంలో ఇంగ్లీషు రాకపోతే మన మెందుకూ పనికిరాము' అని బాధపడేవాళ్లు లక్షలున్నారు మనదేశంలో!

రావు :

ఆమాటకొస్తే, ఇంగ్లీషువాడితో సమానంగా—ఇంకా బాగా కూడానూ—ఇంగ్లీషు మాట్లాడేవాళ్ళూ, రాసేవాళ్ళూ మనదేశంలో అనేకమంది ఉన్నారు. ఏదీ వాళ్ళలో ఒక్కణ్ణి చూపించు అధమం నాతోనన్నా తెలుగు రాసేవాణ్ణి, మాట్లాడేవాణ్ణి!

శర్మ :

అదే నేచెప్పేదీనూ! వాళ్ళకన్నా ఎన్నిరెట్లో తెలివిగలవాళ్లైనా మనవాళ్లు ఆ ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సుతో అణగారిపోతున్నారు. నిజానికి మన మాతృ

భాషనీ, మనదేశాన్నీ సగర్వంగా చెప్పుకోగలస్థితిలో లేకపోబట్టే మన మింకా వాళ్ళ కాళ్ళకింద పడి వున్నాం. అల్లా మన గౌరవాన్ని మనం నిలుపుకోగలిగిననాడే మనం మనదేశాన్ని ఏలుకోగలుగుతాం.

రావు :

మన తెలుగువాళ్ళ కీ జాడ్యం మరీ ఎక్కువ. ఇంగ్లీషులో వాక్యం రాయటం బాగా రాకపోయినా తండ్రికి ఉత్తరం ఇంగ్లీషులోనే రాస్తాడు. తప్పులేకుండా ఇంగ్లీషు మాట్లాడటం చేతకాకపోయినా, స్నేహితులదగ్గిరా, తల్లిదగ్గరా కూడా అముక్కలే ఏకరువు పెడతాడు! ఎల్లా వీళ్ళని మరమ్మతు చేయటం ?

శర్మ :

కుర్రవాళ్లు పొరబాట్లుచేస్తే, పెద్దవాళ్ళన్నా బుద్ధిచెప్పఖర్లా ? ఇదే ఏ బెంగాలీవాళ్ళో, గుజరాతీలో అయితే— "ఏడిచినట్టే వున్నాయి, నీ ఇంగ్లీషు పాండిత్యం, భాషాభిమానమూనూ, ఆ చెప్పే దేదిటో నీభాషలోచెప్పు" అంటారు. ఇంగ్లీషు బాగా వచ్చిన వాళ్లు మాతృభాషలో మాట్లాడటం, రాయటం మొదలుపెడితే, మిగతావాళ్లు అప్పుడు—వాళ్ళను చూసైనా— నేర్చుకుంటారు. బెంగాలీలకున్న యీ అలవాటుని టాగూరు అల్లాగే మార్చలా ?

శాస్త్రి :

అదిసరేగాని...'నాజాతియిది' అని సగౌరవంగా చెప్పుకోటాని కన్నా అర్హతలేని యీ ఆంగ్లో ఇండియన్‌ల కింత ఆధిక్యత ఏమిటి, అర్థంలేకుండా ?

[ఇంతలోకే 'రామకృష్ణాలంచ్ హోమ్' దగ్గర బస్సు ఆగుతుంది. మాటల సందట్లో బస్సు కదులుతుందేమోనని, ఒక్కసారిగా మన మిత్రత్రయం — శాస్త్రి, రావు, శర్మలు—బస్సు దిగి, సరాసరి కాఫీహోటల్లో జొరబడతారు.]

విజ్ఞాన విషయాలు

ఎడాల్ఫు

అనేవాడు కొలోన్‌లో బిషప్: అతణ్ణి క్రీ. శ. 1112 లో చుంచులో, ఎలకలో చంపి తినివేశాయని జనుల నమ్మకం. కొలోన్ జర్మనీలోనిది. నేటి జర్మన్ నియంత పేరులో ఎడాల్ఫు పదం వుంది. కాబట్టి ఈ ఎడాల్ఫుకూ ఆ ఎడాల్ఫుగతేపడుతుందేమో!

* * *

పెర్షియాకు ఇరాన్ అని మారు పేరు. ఇరాన్ అనగా ఆర్యులభూమి అని అర్థం. ఇరాన్ అంటే మన ఆర్యావర్త పదానికి పర్యాయపదం అన్న మాట.

* * *

ఉష్ట్రపక్షి గుర్రంకంటె వేగంగా పరుగెత్తగలదు, సింహంవలె గర్జించగలదు. కాని పక్షిలామాత్రం బాగా ఎగరలేదు.

* * *

గ్రేట్ బ్రిటన్‌లో ఏనగరం కాని సముద్రానికి 75 మైళ్ళదూరానికి మించిలేదు.

* * *

ఆల్ ఇండియా రేడియో 1936 లో స్థాపితమైంది. అంతకుపూర్వం ఆసంస్థకు ఇండియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్ అనేపేరు వుండేది.

* * *

గొరిల్లాశబ్దం స్పానిష్ భాషలోది. ఆశబ్దానికి ఆభాషలో చిన్నయుద్ధం అని అర్థం.

* * *

విన్‌స్టన్‌చర్చిల్ తల్లి అమెరికన్ స్త్రీ.

* * *

మానవుడుపలికే అరవై మామూలు మాటల అర్థాన్ని మామూలు కుక్క తెలుసుకోగలదు.

సుభాషితాలు

ఏపనికాని ఆషామాషీగా చేయతగ్గది కాదు. చేసే ప్రతిపనినీ ఎవడైతే తాను చేయగలంత బాగా చేస్తాడో అతడు అవకాశానికి వేచివుండేవానికంటె అధికుడు అవుతాడు.

—*Joseph Chamberlain*

* * *

యశోవిరాజితుని జీవితానికి ఘనతమ భూషణాలు ఏమిటంటే వినయమూ, బిడియమూ.

* * *

ఒక చిరునవ్వుమీద, ఒక మంచి మాటమీద ఎంతటి మహత్తరవిషయాలు ఆధారపడివుంటాయో ఏమానవుడున్నూ ఎప్పుడుకాని చెప్పలేడు.

—*Wilfred Grenfell*

* * *

తగినంత కారణంవుంటే కాని నీ ఇరుగు పొరుగుమీద సాక్ష్యం చెప్పడానికి పోవద్దు. నీ పెదవులతో మోసం చేయవద్దు.

—*Proverbs*

* * *

సుగుణం అంతసుదూరాన్ని వుందా? సుగుణవంతుడనై వుండాలని నా అభిలాష. ఆ అభిలాషనుబట్టి సుగుణం నాకు అందుబాటులోనే వుంది.

—*Confucius*

* * *

ఎవడు తన విధాయక కృత్యాన్ని తప్పించుకు తిరుగుతాడో వాడు రాగల ఒక లాభాన్ని పోగొట్టుకున్నవాడు అవుతున్నాడు.

—*Theodore Parker*

లలిత ఇంగ్లీషు పాండిత్యం

[చిన్న కథ]

వయస్సు ముదరని
బావామరదళ్ల
చదువు ముచ్చట్లు

రచయిత:

జనస్వామి కోదండరామశాస్త్రి

ఒకరోజు రాత్రిసమయాన పరంజాలో దీపంముందు కూర్చొని సైన్సుపాఠం చదువుకుంటున్నా. లలిత నెమ్మదిగా నడుస్తూ చిరునవ్వుతో నాదగ్గఱకొచ్చి కూర్చుంది. దాని హస్తాలు మెల్లిగా నాహిస్టరీబుక్కు మీదకు జరిగినాయి. అందులో ఏదో పేజీతీసి 'అక్బరు గొప్ప రాజకీయవేత్త. అతడు హిందువులనూ, మహమ్మదీయులనూ సమదృష్టితో పరిపాలించెను......' అని అంటూ నాకంటె బిగ్గఱగా నాకు తోచకుండా చదవ మొదలెట్టింది.

పుస్తకం మూసేసి చేతితోపట్టుకుని 'అబ్బ! ఏమిటీగోల?' అన్నాను కొంచెం కోపంగా.

'ఇది గోలకాదోయ్, బావా! చదువు.' అని అంది లలిత చిరునవ్వుతో మాటల్ని ఒత్తి పలుకుతూ.

'ఈ పొలికేకలేనా చదువు!' అన్నాడు.

క్రిందిపెదవి లోపలికి అదిమిపెట్టుకుని కళ్లు పెద్దవిచేసి 'పొలికేకలు వెయ్యడంవల్లకూడా కొంత ప్రయోజనంవుంది. కంఠస్వరం సాఫీ తేలుతుంది.' అని తెల్లని పలువరస కనపడీ కనిపించకుండా నవ్వుతూ జవాబు.

'నీ కంఠస్వరం సాఫీతేలడం ఏమోగాని, యీ సైన్సుపాఠం రాకపోతే రేపు స్కూల్లో మాస్టరుమాత్రం నా వీపు పగలకొడతాడు.'

పకపకా నవ్వులు- అది నవ్వినకొద్దీ నాలో కోపం ఎక్కువగా రగుల్కొన్నది.

రెండు నిముసాలపాటు అట్లా నవ్వి 'అల్లరిపిల్లల్ని మేస్టరు కొడతాడంటే కొట్టడూ!' అంది.

'అవును. నేను అల్లరిపిల్లవాడ్ని. నువ్వు మహాబుద్ధిమంతురాలివి. ఏం! కదూ?'

నాలో కోపం హెచ్చినకొద్దీ లలిత నవ్వు ఎక్కువవుతోంది.

'నేనేం అల్లరిదాణ్ణి కాదు. అల్లరివాళ్ళే పెదవిలు బిగపెడతారు, కళ్లురిమి చూస్తారు, వారానికి రెండు పెన్సిళ్లు చొప్పున పారేసుకుంటూ వుంటారు, అదేమిట్రా అని పెద్దవాళ్లు కోప్పడితే గావుమని ఏడుస్తూంటారు. పాఠాలు చదువుకోకుండా బళ్ళోకి పోయి మేస్టరుగారిచేత వీపు వాయింపించుకుంటారు...' పెదవిలు ముచ్చటగా కదుల్చుతూ, అవసరమైన చోట్ల చేతివ్రేళ్ళతో సౌంజ్ఞలు చేస్తూ, పాఠం వప్పచెప్పినట్లుగా గబగబా అంటున్న ఆ మాటలు వినగానే నాకు ఆపుకోలేని నవ్వు వచ్చింది.

ఏమీ చలించకుండా చిరునవ్వుతో మళ్ళీ వరస అందుకుంది. 'ఎప్పుడు పడితే అప్పుడు నవ్వుతారు. స్కూలు వదిలాక స్నేహితులతో తిరిగితిరిగి పొద్దుపోయే వరకూ ఇంటిముఖం చూడరు. దీపానికయినా విసుగెత్తుతుందిగాని వాళ్ళకుమాత్రం పాఠంరాదు— ఇటువంటివాళ్లు అల్లరిపిల్లలు కాని నేనెందుకవుతానోయ్? బావా! చెప్పు. నేను బుద్ధిమంతురాల్ని. ఎంత శ్రద్ధగా చదువుతున్నానో చూడు' అని అంటూ అక్కడ

వున్న ఓ పుస్తకం తెరిచి ఖంగుమని ప్రతిధ్వనించేలాగు 'ఏ అనువాడు గంటకు ఆరుమైళ్లు నడచెను. బి అనువాడు తొమ్మిదిమైళ్లు నడిచెను. సి అనువాడు పన్నెండు మైళ్లు నడిచెను...' అని చదువుతూండగా నేను ఫక్కున నవ్వాను.

'ఏమే గుడ్ బాయ్! అంత నవ్వెందుకొస్తుందీ? చదువుకో.' అంది.

ఆ ఇంగ్లీషుముక్క వినేటప్పటికి నానవ్వు మరీ ఎక్కువైంది లలితకు అసలు ఇంగ్లీషు రాదు. ఎక్కడో ఎవరో మాట్లాడుకుంటుంటే వినొస్తుంది. చెడా మడా వాగేస్తుంది.

"లలితా! గుడ్ బాయ్ అంటే అర్థమేమిటే?"

"ఆఁ. నీకు వచ్చినంతమాత్రపు ఇంగ్లీషు నాకు రాదనుకున్నావా?"

"అవును. చెప్పు"

"గుడ్ బాయ్ అనగా ఓ అల్లరి పిల్లవాడా అని అర్థం–"

"చాలా బాగుంది, లలితా! నీ ఇంగ్లీషు" అని విరగబడి నవ్వడం చూసి లలిత కొంచెం ముఖం చిన్నబుచ్చుకుని "ఎందుకోయ్ వెల్ అట్లా నవ్వుతావ్" అని అంది.

నవ్వు ఆపుకుంటూ "వెల్ అంటే అర్థమేమిటి? లలితా!" అనిఅడిగాను,

లలిత తడుముకోకుండా వెంటనే జవాబు చెప్పింది "మనిషి అని అర్థం–"

"వెల్, లలితా! వెల్. వెల్" అని నేను నవ్వుతూండడం చూసి లలిత, మూతినికోపంగా ముడుచుకుని 'చూడమ్మా, చూడమ్మా నన్ను వెల్ అన్నాడు. నేనేం కాను వెల్ ని. నువ్వవుతావ్, మీ అన్నయ్యవతాడు. మీఒదినఅవుతుంది.' అని అంది.

"వెల్ అంటే ఏమిటనుకున్నావ్ ?లలితా' బాగు అని అర్థం–"

"ఆఁ. అంతమాత్రం నాకు తెలియదనుకున్నావేం. నన్ను తప్పుడుమాట అని మళ్ళీ తప్పుకుంటున్నావ్? వెల్ అనగా 'సన్యాసీ' అని కాదేం ?"

"కాదు, లలితా"

"కాదేం? మానాన్న ఇంట్లో లేడే! సరే కానియి. ఆ ఇన్స్పెక్టరుగారి దగ్గఱ కెళదాం రా" అని అంటూ నన్ను చెయ్యిపట్టుకుని ఎదుటింట్లో కాపురంవున్న ఇన్స్పెక్టర్ గారివద్దకు తీసుకెళ్ళింది. మా ఇద్దర్నీ చూడగానే ఆయన చిన్నగా నవ్వుతూ "ఏం లలితా? మీ బావమీద ఇప్పుడేమన్నా కేసు పెట్టావా ఏమిటే?" అన్నాడు–

"చూడండి నన్ను ఇతను వెల్ అన్నాడు–"

"మంచిదేగా"

"ఏం మంచిదండీ- నన్ను వెల్ అంటేనూ—"

"వెల్ అంటే మంచిమాటే నమ్మా"

"మంచిమా టెందుకవుతుందండీ- నాకు తెలియదనుకున్నారా?"

"ఆఁ నువ్వు చెప్పు–"

"'సన్యాసి'అని కదూ అర్థం"

ఆయన పకపకా నవ్వుతూ "బలేదానివమ్మా, లలితా! నీచేత కొత్తగా ఒక డిక్షనరీ రాయించాలిసిందే" అని అనడం విని లలిత బయటికొచ్చేసింది–

గడియారం పదికొట్టాక రళ్ళ నాన్న ఇంటికిరాగానే అంతదతావ మేలుకుని ఆయనతో జరిగిందీకూలం చెప్పింది. ఆయన 'అది మంచిమాటేనమ్మా' అని నచ్చచెప్పేవరకూ లలిత సంతృప్తి పడిందికాదు–

కలిగినవారి కోడలికి

ఆశ్వయుజమాసములో అట్లు తినా ప్రొద్దుండదు—
కార్తిక మాసములో కడవ కడగా ప్రొద్దుండదు—
పుష్య మాసములో పూసగుచ్చా ప్రొద్దుండదు—
మాఘమాసములో మాట్లాడా ప్రొద్దుండదు—

ఈమాటలు పై నాలుగుమాసాల్లో పగళ్లు సన్నంగా వుండడాన్ని తెలిపే నానుడులు.



ఇరవైఆరు పొడుపుకథలు

ఇక్కడ ముద్రితమైన ఇరవై ఆరు పొడుపుకథలకు వాని పక్కను మీకుతోచిన జవాబులు వ్రాయండి. పక్కపుటలో మేమిచ్చిన జవాబులతో తైఫారుచేసుకుని మీరు ఎన్నింటికి సరియైన జవాబులు ఊహించారో తెల్సుకోండి.

—సంపాదకుడు.

1 అప్పళం కొప్పళం సానమ్మ కొప్పులో నల్లత్రాచు.

2 అప్పడం చెప్పడం మీ అత్తగారి కొప్పులో కోతిపిల్ల.

3 అవురుదుబ్బులో ఆవు మేస్తున్నది.

4 అంభాలమీద కుంభాలు, కుంభాలమీద కుడితితొట్టి, కుడితితొట్టిమీద గుండ్రాయి, గుండ్రాయిమీద అవురుదుబ్బు, దానిమీద ఆవులు మేయుచున్నవి.

5 అరచేతంతపట్నం, అరువైయారు గదులు, గదికి తుపాకి, గదికి బాకు.

6 అయిదుగురు పట్టంగ, పదునారుగురు తొయ్యంగ, గుంజుపోయి గుండావతిలో పడ్డది.

7 అగ్గి అగ్గిదాయ, భోగ్గుభోగ్గా చాయ కంగిపప్పుచాయ.

8 ఏమల బుట్టంతనుయ్యి. వేసేచాద, తీసేచాద.

9 ఒకరికిచ్చివేసి నీవు నిలుపుకోవలసినదేమిటి?

10 ఒక అమ్మకడుపునబుట్టాను. నీచేతిదెబ్బలు తిన్నాను. నిప్పులగుండంలో పడ్డాను.

11 ఒసే ఒసే నీవు వండాలేదు వార్చాలేదు– నీ ముక్కెందుకు మసియైనదే.

12 ఈకలులేనిపిట్ట యిల్లెక్కింది.

13 కర్రవెనుకకర్ర, ఆకు అరచెయ్యి పువ్వు పట్టుకుచ్చు కాయ రుద్రాక్ష

14 అమూరాదేశాన్నుంచి కొమారాపం వచ్చె కోసేవారేగాని తినేవారు లేరు.

15 మానులో మానుపుట్టె, మహిమచక్రం పుట్టె తినరాని పండుపుట్టె తీపిపుట్టె

16 కిటకిట తలుపులు, కిటారు తలుపులు ఎప్పుడుతీసినా చప్పుడుకావు

17 దానికట్టు బొమ్మకట్టు, దానికళ రాజకళ దాని పుట్టిల్లు పెంటపోగు

18 అడవిలోపుట్టింది అడవిలో పెరిగింది మాయింటికొచ్చింది తైతక్కలాడింది

19 దేహమంతాకళ్లు దేవేంద్రుడు కాడు వరవాహనములేనిది వదులలేదు.

20 ఇంటివెనకాల యింగువచెట్టు ఎంతకోసినా గుప్పెడుకాదు

21 ఎద్దులు పడుకుంటే పగ్గాలు మేస్తున్నాయి

22 గడంతలంజకు ముంతంతకొప్పు

23 మారకథ మారుకథ మంకెన్న నీకు నాకు లంకెన్న

24 తండ్రి గరగర, తల్లి పీచుపీచు బిడ్డలు రత్నమాణిక్యాలు మనుమలు బొమ్మరాళ్లు

25 తోకలేనిపిట్ట తొంభయి ఆమడ వెళ్ళింది.

26 కుదురు మామిడి, గుంపుచక్కన ఆకు పుల్లన, కాయ కమ్మన.

త్రిఫలా చూర్ణము

(కరక, తాని, ఉసిరికలు త్రిఫలాలు)

త్రిఫలా చూర్ణమును మట్టిముంతలో ఒకతులమెత్తు వేసి దానికి నాలుగు రెట్లు నీళ్లుపోసి రాత్రియంతయు నుంచవలెను తెల్లవారి దానిని వడకట్టవలెను. శుద్ధమగు త్రిఫలాజలముతో నేత్రములను కడుగుకొనవలెను. దీనినుండి సామాన్య నేత్రవ్యాధులు శమించును. నేత్రములకు వ్యాధులురాకుండ కాపాడును. నేత్రములను, చూపును బలపరచును.

* * *

త్రిఫలా చూర్ణమును పెరుగుతోనూరి తలకురాచుకొని నిత్యము స్నానముజేయుచుండిన తలలో చుండు, తలపోటు తగ్గును. అకాలమున నెరసిన వెండ్రుకలు నల్లబడును.

* * *

త్రిఫలా చూర్ణమును వెన్నతోజేర్చి తలకురాసికొని స్నానముజేయుచుండిన తలవేడిమియు కండ్ల వేడిమియు ఒంటి తలనొప్పియు తగ్గును. నేత్రములకు చలువజేయును. మెదడును చల్లబరచును.

* * *

త్రిఫలా చూర్ణమును మెత్తగనూరి తలకురాసికొని స్నానముజేయుటచే శిరోరోగములు రాకుండ కాపాడును.

* * *

నూనె లేక నెయ్యితో తలంటుకొనియూజిడ్డువదులుటకు త్రిఫలా చూర్ణమును మెత్తగానూరి రుద్దుకొనుటచే శిరోరోగములను రాకుండ జేయును. వెండ్రుకలను పెంచును.

* * *

త్రిఫలములను నాలుగురెట్ల నీళ్ళతో కషాయముబెట్టి వడకట్టి యా కషాయముతో గండూషము జేసిన పండ్ల చిగుళ్ల వాపు, పుండు, చీముకారుట, పండ్ల కదిలిక, పండ్లపోటు వీని నన్నిటిని తగ్గించును.

* * *

చీము, సొరంగములు, దుర్గంధము, నానావిధ స్రావములు, వీనితోగూడిన వ్రణములను త్రిఫలాకషాయముతో కడగుచుండిన వెంటనే శుభ్రపరచును. త్వరలో వ్రణములనార్పును. శారీరక వ్రణసామాన్యములను రాచపుండ్లను కుష్టువ్రణములను త్రిఫలాకషాయముతో కడగుచు ఆవ్రణములపైన ఈ కషాయములో తడిపిన దూదినుంచుట చాలమంచిది.

* * *

త్రిఫలా చూర్ణమును ప్రతినిత్యము రాత్రి పావలాయెత్తు మొదలు అరతులమెత్తును కొంచె ముడుకునీళ్ళతో కలిపి పరుండబోవునపుడు సేవించవలెను. చాలా కాలమునుండియున్న మలబద్ధముబోవును. ప్రమేహ మధుమేహ బహుమూత్రలకు మిక్కిలి మేలుజేయును. మూత్రరోగమందలి భారమును, తీపిని కొంతవరకు తగ్గించుమ. అజీర్ణవికారములను దగ్గిరకు రానియ్యదు.

* * *

త్రిఫలా చూర్ణమును దోరగమాడ్చి భస్మముజేసి దానిని పటికనీళ్ళలో కలిపి మూలశంఖలయందలి మొలకలకు పూయుచుండిన రక్తమూలము నిలుచును.

* * *

త్రిఫలా చూర్ణ భస్మమును ఒం గురిగింజలయెత్తు కొంచెము ఆవుపాలతో కలిపి తెల్లవారి సాయంకాలము సేవించిన నోటనుండిపడురక్తము తగ్గును.

—సుధ.

పువ్వుల్ల మహాలక్ష్మి

రావిఆకు చిలకమ్మ ఆడవే పాప
రాజులు నాచెయ్యి చూడవచ్చారు
చూడవచ్చినవారు ఏమితెచ్చారు
ప్రధానపువుంగరం భయిడీవత్తులు
గాకుడక చేఇంచి గంటవాయించి
అన్న అందలమెక్కి తాగుఱ్ఱమెక్కి
గుఱ్ఱమువీాదికి పల్లము తేరే
పల్లమువీాదికి పాపడుని తేరే
పాపడుముందరకి కూతురుని తేరే
కూతురుజడలోకి కురువేరు తేరే
ననుగన్నతల్లికి గొలుసు తేరమ్మ
నాకొక్క ముచ్చాల బొట్టు తేరమ్మ
బొట్టుకి బొమ్మంచు చీర తేరమ్మ
చీరకి చిలకల్ల రవికె తేరమ్మ
రవికకు రత్నాల పేరు తేరమ్మ
పేరుకి పెట్టెల్ల సొమ్ము తేరమ్మ
సొమ్ముకి సొంపైన వళ్లు తేరమ్మ
వంటికి వకచాయి పసుపూ తేరమ్మ
పసుపుకు పాకేటి నీళ్లు తేరమ్మ
నీళ్లకి నిమ్మల్ల చెట్టు తేరమ్మ
చెట్టుకు చేమంతి పువ్వులు తేరమ్మ
పువ్వుల్లమహాలక్ష్మిని పూజించరమ్మ.

—పాత పాట.

ఇరవై ఆరు పొడుపు కథలకు

జవాబులు

1. సవరం- 2. సవరం- ?. పేను- 4 పేలు- 5. తేనె పట్టు- 6. అన్నం ముద్ద- 7. గురివిందగింజ- 8, గానుగ- 9. మాట- 10. కచ్చిక- 11. గురివింద గింజ- 12. అనపకాయ- 18. ఆముదపు చెట్టు- 14. పగడము- 15. పసిపిల్లవాడు- 16. కనురెప్పలు- 17. విస్తరి- 18. చల్లకవ్వం- 19. వల- 20. పొగ- 21 గుమ్మడితీగలు- 22. జొన్నకంకె- 23. గొళ్లెము- 24. పనసకాయ- 25. వుత్తరం- 26. శనగకాయ.

తాంబూల మర్మములు

[మన దేశీయుల్లో తాంబూలచర్వణం విశేషంగా వ్యాపించివుంది. కాగా తాంబూలాల విషయక విజ్ఞానాన్ని పెంపొందించే ఈ వ్యాసం తాంబూలప్రియులైన వారందరూ పఠింపదగివుంది.--సంపాదకుడు.]

తాంబూలమన నేమి.

తాంబూలమనగా సాధారణముగ వక్కలు ఆకులు సున్నము వీని సంయోగమును భక్షించుటకు ప్రక్రియా విశేషము దీనియందుగ వస్తువిభవము కొలదిని పచ్చకర్పూరాదుల జేర్చుటయు విధివిహితముగ నున్నది.

వక్కలాకుల పరిమితి.

ఒకవక్క, అయిదు ఆకులు, అర్ధనిష్క చూర్ణము (అనగా మంచి సున్నము), తదర్ధము కర్పూరము, మూడు తక్కోలములు, నాలుగు లవంగములు, ఎనిమిదవ వంతు జాజికాయ, ఇవి యన్నియు శాస్త్రీయ తాంబూలమునందమరి యుండును.

తాంబూల గుణము.

తాంబూలసేవనము రుచిని, అగ్నిదీప్తిని గలిగించును. నోటియందలి క్రిములను గళమందలి శూలలను హరించి నైర్మల్యమును సుగంధమును నొసంగి దంతములకు దృఢత్వము నాపాదించును. భోజనకుతూహల గ్రంథమున తాంబూలము కటురస (కారము) ప్రధానమై తిక్త, మధుర, లవణ, కషాయానురసములు గలదై వాతఘ్నమై క్రిములను కఫమును హరించుననియు, జఠరాగ్నిని సందీపనము నర్చుననియు వచింపబడినది.

తాంబూల విశేషములు

తాంబూలమునకు ప్రాముఖ్యముగా నాగవల్లీ (తమలపాకులు) పత్రములే స్వీకరింపబడుచున్నవి గాని గానుముషి, ముంతమామిడి చిగుళ్ళు, కలవ రేకులు, పిసిని వాడుకొనుటయు గలదు. ఇవి జిహ్వాపరిశోధకములై ముఖాంతరముల ప్రధ్వంసకములై, దంతదార్ఢ్యకరములై, శ్లేష్మనిర్హరకము లగుచున్నవి. శంఖచూర్ణము తాంబూలమున నుపయోగించిన, ఉదరశూలలు, గుల్మములు పంచబాగాళములగుటయు, ప్రవాళాది భస్మములు కాసముల పొగరు నణచుటయు సర్వత్ర విదితము. కర్పూరము, తక్కోలములు, కాచు, కస్తూరి వీనితోగూడిన తాంబూలములు ఉత్తరోత్తర గుణవర్ధకమై సుస్వరమును సుగంధమును మనోహర్షమును తేజస్సును గలిగించి నరములకును బుద్ధికిని మెదడుకును శక్తిని హెచ్చించి, ముఖరోగములను దరికి జేరనియ్యదు. ఖాదిర (కాచు) యుక్త తాంబూలము మహాశ్రేష్ఠమైనదిగ పరిగణింపబడి యున్నది. తాంబూలమున కుపయోగించుకొను మాత్రాప్రక్రియ లెన్నియో గలవు.

తాంబూల సేవన కాలము.

తాంబూల సేవనమునకై ప్రాతఃకాలమును కొందఱును, భోజనానంతరమును కొందఱును, ప్రాతర్మధ్యాహ్న రాత్రి కాలమును గొందఱును, యుక్తసమయమని భావించి వచించియున్నారు. ఇట్టి త్రివిధ కాలనిర్ణయమునందు ప్రాతఃకాలమున పూగాధిక్యముగను, మధ్యాహ్నమున చూర్ణాధిక్యముగను, రాత్రులయందు పర్ణాధిక్యముగను ఉపయోగించుట గుణావహము.

తాంబూల రససేవన క్రమము:

తాంబూలము నోటనుంచుకొని నమలినచో మొదటగ నెడలు రసము విషతుల్యమగును. రెండవ పర్యాయము వచ్చునట్టి రసము అజీర్ణకరమై భేదనగుణము గలిగియుండును. మూడవసారి యుత్పత్తి నందు రసము అమృతోపమానమై పరగును. ఆకారణములచే మొదటి రెండవ (వాయిల) రసములవర్జించి మూడవదానిని గ్రక్కొనవలయును

విద్యాపరిగ్రహణశీలులు రాత్రియందు తాంబూలము సేవించుట తగవు కాదు.

దోషములు :

క్రముక పర్ణ చూర్ణము(సున్నము) అను దోషములుండుట సహజము. వక్కలయందలి కీటకములు గలగండాది రోగములను పర్ణాంతర్గతములు ముఖరోగములను చిన్న చిన్న రాళ్ళతో గూడిన చూర్ణము అశ్మర్యాది రోగములను, జనింపజేయును గాన వానిని పరిశుద్ధముగావింపక యుపయోగింప గూడదు. పర్ణమూలములను, పర్ణాగ్రమును (ఆకుకొన), యీనెలను దీసివైచి యుపయోగింపవలయును. సున్నపు ఆకును విడువవలయును. మఱియు పత్రమును చూర్ణమును లేక వక్కలను మాత్రమే భక్షించుట పాండురోగమునకు హేతువగును. తాంబూలాదియందు కొంచెము త్రుంచి వేయగా మిగిలిన ఆకుయొక్క కొనయందలి భాగమును నమలినపిమ్మటగాని వక్కలను ఆకులను ధరింప నర్హముగాదు.

పర్ణములు :

తాంబూలమునకై వినియోగించు పర్ణములు లేతవి గాక బాగుగా పండినవిగ నుండవలయును.

వక్కలు

మంచి దేశమునందు పుట్టినవై సుపక్వములై కఠినములుగ చిక్కణములుగ శశవిషాణ సన్నిభములుగ నుండవలయును.

చూర్ణము

నీటిగాయమున కర్పూరము తైలబిందువులు పసపు త్రికజంబీరములు ఈపదార్థములతో ఘనముగా జేయబడి శుద్ధిగాంచిన ముక్తాప్రవాళ అశ్మ శంఖభస్మముల చూర్ణము యోగ్యము.

తాంబూలము త్రిదోషహారము :

చూర్ణము (సున్నము) ఉష్ణవీర్యమగుటచే వాతమును, పత్రములు (ఆకులు) కటువిశిష్టములగుటచే కఫమును, ఫలములు (వక్కలు) కషాయరసములగుటచే పిత్తమును హరించును. అట్లగుటంజేసి తాంబూలము త్రిదోషహారమని ప్రసిద్ధిజెందినది. తాంబూలము క్రిమిదంతముల గుణావత్తరము. క్షారమును (సున్నమును) అత్యంతము సేవించినచో పండత్వము గలుగును.

తాంబూలాతియోగము :

తాంబూలాతియోగముచే పాండుత్వము, దంతదౌర్బల్యము, బలక్షయము, అక్షిరోగములును ఏర్పడును. ఇది పిత్త ప్రకోపజనకమగుటచే నుష్ణాధిక్యమును ప్రజ్వలింపజేయును.

తాంబూలసేవానర్హులు :

రూక్షముచేతను పిత్తోద్రేకముచేతను రక్తపిత్తముచేతను పరితపింపబడువారును జ్వరితులును నేత్రరోగార్తులును కృశులును క్షయరోగ పీడితులును మొదలగు వారనర్హులు-

తాంబూల విరుద్ధవస్తువులు :

పాలు, వెలగపండు, పనస, అమ్లములు గానుండు ఫలములు, అరటిపండ్లు, ఇక్షుఖండములు, ఘృతము, తేనె, నారికేళము, ఇవి తాంబూలముతో విరోధించును. కనుక వీనిని తినిన యుత్తరక్షణమునందే తాంబూలమును సేవింపగూడదు. ఈ విరుద్ధ వస్తు సంయోగజనిత విషము మహాక్రూరమై మనుజులను హింసించును. తాంబూలము వేసికొనుచు నట్లనే ప్రాణములను త్యజించినవారలు అనేకులు గలరు. అట్టి వారియొక్క కష్టములేని నిష్కారణమరణములకు కారణమేమి యుండవచ్చునని యోచించుచున్నవారలు- సూక్ష్మముగ బరికించినచో నట్టి విరుద్ధములే సంప్రాప్తములై యుండునేమో యెవరూహింపగలరు ? మఱియు భుజించియు, నిద్రనుండి లేచియు, స్నానమొనర్చియు, వాంతిజేసికొనియు, నుండునట్టివారలు గడెసేపు నిదానించిగాని తాంబూలచర్వణమునకుపక్రమింపవలదు-

తాంబూలజనితమునకు ప్రతిక్రియ

తాంబూలముచే గలిగిన సొక్కునకు చింతపండువాసిన వెంటనే తగ్గును మఱియు చల్లని నీళ్ళను సేవించి విశ్రాంతిని దీసికొనుట మంచిది. పేరిననేతిని కొంచెము నోట నుంచుకొని రసమును మ్రింగినచో నెట్టి క్రూరమైన సొక్కైనను అప్పుడే నివర్తించును (—సుధ)

రాజ్యశ్రీ

హైందవ చక్రవర్తులలో ఒకడైన హర్షవర్ధన మహారాజు చెల్లెలు. రాజ్యశ్రీ మూలమున స్థానేశ్వర కన్యాకుబ్జ రాజ్యములు ఏకమై భారతదేశాన ఒక పెద్ద రాజ్యము ఏర్పడడానికి హేతువయినది.

క్రీస్తుశకము ఆరవ శతాబ్దాంతమున స్థానేశ్వరరాజ్యమునకు అధీశ్వరుఁడు ప్రభాకరవర్ధనుఁడు- అతని భార్య యశోవతి. ఆరాజదంపతులకు రాజ్యవర్ధనుఁడు, హర్షవర్ధనుఁడు అను నిరువురు కుమారులు; రాజ్యశ్రీఅను కుమార్తెయుఁ గలిగిరి. ఇందు రాజ్యశ్రీ కడగొట్టు సంతానము ఆమె 593-వ సంవత్సరమున జననము పొందెను ఆమెకంటె హర్షవర్ధనుఁడు మూఁడు సంవత్సరములు, రాజ్యవర్ధనుఁడు ఏడు సంవత్సరములును పెద్దవారు

అన్నలతో ఆట పాటలందు వినోదించుచు రాజ్యశ్రీ క్రమముగా పెరుగుచుండెను సంగీతము, సాహిత్యము, నాట్యము మొదలగు లలితకళలయందు ప్రపూర్ణులైన పండితురాండ్రతో నిరంతర పరిచయమును సంపాదించి ఆమె ఆయావిద్యల నేర్చెను. కొంతకాలమునకు ఆమె వరయోగ్య యయ్యెను.

అప్పుడు ప్రభాకరవర్ధనుఁడు తన కుమార్తెను ముఖారి రాజ్యవంశజుఁడును, అవంతివర్మ మహారాజు తనయుఁడును ఐన కన్యాకుబ్జరాజ్యపాలకుఁడు గ్రహవర్మకిచ్చి అనంత వైభవముతో, ఉచితవినోదములతో వివాహముచేసెను. ఆ వివాహసమయమున మహారాజులు సమితము తమ సార్వభౌముఁడగు ప్రభాకరవర్ధనుని ఆజ్ఞ తలనిడికొని నడుములు బిగించి అలంకృతాచరణమున ఒళ్లుమఱచి పనిచేసిరి. తూర్పు సీమలనుండి అతని సామంతరాజుల భార్యలు వచ్చి పెండ్లికి శోభ తెచ్చిరి.

పెండ్లియైన అనంతరము కొంతకాలమునకు రాజ్యశ్రీ ఈడేఱి అత్తవారి గ్రామమగు కన్యాకుబ్జనగరమునకు వెడలిపోయెను.

ఇంతలో ఇచ్చట స్థానేశ్వరమున ప్రభాకరవర్ధనుఁడు పరలోకమునకుఁ బోయెను. అప్పుడు అతనితోఁగూడ నతని భార్య సహగమనముచేసెను, రాజ్యవర్ధనుఁడు రాజయ్యెను. కాని రాజ్యలాభము అతనికి సుఖకరము కాదయ్యెను. రాజ్యశ్రీ సేవకులలో ముఖ్యుఁడైన సంవాదకుఁడు అనువాఁడు కన్యాకుబ్జమునుండి స్థానేశ్వరమునకు వచ్చి రాజ్యవర్ధనునితో ఇట్లు మనవిచేసెను!

'ఆర్యా! ఇచ్చట స్థానేశ్వరములో తమ పితృదేవులు ప్రభాకరవర్ధన మహారాజులవారు దివంగతులైన దినముననే అచ్చట కన్యాకుబ్జములో తమ బావమఱఁదియైన గ్రహవర్మ మహారాజు క్రూరుఁడగు మాళవదేశాధిపతిచే వధింపఁబడెను. ఆనీచుఁడంతతోఁ బోవక ఏలినవారి సోదరియగు రాజ్యశ్రీని బంధించెను. బందిపోటువాని భార్యవలె ఆమె పాదములకు లోహపు బేడీలు వేయించి ఆదుష్టుఁడు ఆమెను కన్యాకుబ్జమునందే కారాగృహమున త్రోయించెను. నిన్నటివఱకు కన్యాకుబ్జమున మహారాజ్ఞియై చెలువొందిన రాజ్యశ్రీ నేఁడు అనగరముననే బందీయైయున్నది. గ్రహవర్మ చనిపోవుటచే తమ్ము నడపు సేనాని లేక అల్లాడుచున్న కన్యాకుబ్జము సేనలను జయించి ఆరాజ్యమాక్రమించుటకు మాళవదేశాధీశుఁడు విశ్వప్రయత్నములను చేయుచున్నట్లు తెలియుచున్నది. కావున ఏలినవారు వెంటనే వచ్చి మీసోదరి రాజ్యమును నిలపవలెను.'


ఈ సమాచారము వినుటతోడనే అతనికి విచారము, రోషము

ఒక్కసారిగా వచ్చెను. అందు రోషము అధికతరమయ్యెను. అగుటచే నాతఁడు వెంటనే రణభేరిని మ్రోయించెను.

నగరరక్షణార్థము తన సోదరుఁడగు హర్షవర్ధనుని స్థానేశ్వరమున దిగవిడిచి రాజ్యవర్ధనుఁడు బంధి యను తన సేనానితోఁ జైత్రయాత్రకు వెడలెను.

మాళవదేశాధిపతి వానికి ఎదురువచ్చెను. పెద్దకయ్యము జరిగెను. తనబావను జగిని చంపి సోదరిని చెఱఁబెట్టిన మాళవదేశాధీశుని ముక్కాకలు దీరిన వీరుఁడగుటచే రాజ్యవర్ధనుఁడు సులభముగ నోడించి చంపివైచెను. మాళవరాజు రస్తుసామగ్రి అంతయు రాజ్యవర్ధనుని కైవసమయ్యెను. తన సేనానియగు బంధిని వాని సంరక్షణార్థము నచ్చట నిలిపి రాజ్యవర్ధనుఁడు కన్యాకుబ్జమునకుఁ బోయెను.

ఆ దినములలో కర్ణసువర్ణదేశమునకు (గౌడ) శశాంకుఁడు అను



వాఁడు రాజుగా నుండెను. ఆతఁడు మిక్కిలి దుష్టుఁడు. కుటిలవర్తనుఁడు. ఆతఁడు మాళవదేశాధిపతికి ప్రాణమిత్రుఁడు. కన్యాకుబ్జరాజ్యమును లోఁగొనుటకుఁ దనకు సాయము రావలసినదని మాళవరాజు శశాంకునకు వర్తమానించెను. శశాంకుఁడు బయలుదేరి కన్యాకుబ్జము సమీపమునకు వచ్చినంతలో తన మిత్రుఁడు మాళవదేశాధిపతి రాజ్యవర్ధనుని చేతులలో మరణించిన సంగతి వినెను. తన మిత్రుని చంపిన రాజ్యవర్ధనుని బ్రతికి పోనిచ్చుట తనకు ధర్మము కాదని ఆకుటిలవర్తనుఁడు నిశ్చయించెను. సాహసముతో రాజ్యవర్ధనుని ఎదిరించి పోరి గెలుచు ధైర్యము ఆతనికి చాలకపోయెను. అగుటచే నాతఁడు మాయోపాయములవలన రాజ్యవర్ధనుని మట్టుపెట్ట తలంచెను. ఆతలంపుతో నాతఁడు రాజ్యవర్ధనునితో రాయబారములు నడపెను. రాజ్యవర్ధనుని విజయమును తానుకూడ నంగీకరింతుననియు, అందుకు నిదర్శనముగా తన కుమార్తె నాతని కిచ్చి వివాహముగావింతుననియు కబురు చేసెను. అమాయికుఁడగు రాజ్యవర్ధనుఁ డీ మాటలు సత్యములని నమ్మెను. అగుటచే నాతఁడు నిరాయుధుఁడై ఒంటరిగ శశాంకుని బసకుఁబోయెను. అప్పుడు శశాంకుఁడు రాజ్యవర్ధనుని తుదముట్టించెను

రాజ్యవర్ధనుని అశ్వసేనాధ్యక్షుడగు కుంతలుఁడు ఈ దుఃఖసమాచారమును తెలిసికొనిన వెంటనే బయలుదేరి పోయి స్థానేశ్వరము చేరి హర్షవర్ధనునితోఁ జెప్పెను. తోడనే హర్షవర్ధనుఁడు రణభేరి మ్రోయించెను.

సోదరిని చెఱవిడిపించుట, సోదరుని శత్రువుల నాశనముచేయుట-ఇవి ఆతని దీక్షలు. సేనల కూర్చుకొని ఆతఁడు దండయాత్రకు వెడలెను. మార్గమధ్యమున బంధి వచ్చి హర్షవర్ధనుని కలసికొనెను.

అప్పు డాతనిని హర్షుఁడు తన సోదరి రాజ్యశ్రీ వృత్తాంతము అడిగెను. వానికి బంధి 'రాజ్యవర్ధనుఁడు దివికేగిన పిమ్మట కన్యాకుబ్జమున పొడసూపిన అనంత కల్లోలములో రాజ్యశ్రీ ఎట్లో చెఱ విడిపించుకుని చెలికత్తెలతో వింధ్యపర్వతారణ్యమునకు పాఱిపోయెనని జను లనుకొనుచున్నారు' అని చెప్పెను

ఈమాట వినుచునే హర్షవర్ధనుఁడు గుఱ్ఱము నెక్కి కొద్దిమంది అనుచరులతో వింధ్యపర్వతారణ్యములకు ఉడాయించెను. అడవిదారుల నన్నిఁటిని బాగుగ నెఱిఁగిన నిర్ఘాతుఁడను కొండరాజు పరిచయము కలిగెను ఆతడు హర్షుని వింధ్యపర్వతారణ్యములో ఆశ్రమము నిర్మించుకొనియున్న దివాకరమిత్రుఁడను బౌద్ధముని యొద్దకుఁ గొనిపోయెను.

ఈ దివాకరమిత్రుడు మొదట వైదికమతావలంబి కాని పిమ్మట

బౌద్ధమతము స్వీకరించెను. వింధ్య పర్వతారణ్యములో ఆశ్రమము నిర్మించుకొని శిష్యులను చేరదీసి విద్యలగఱపుచుండెను. గ్రహవర్మ జీవించియుండినప్పుడు అతడును, ఈతడును మంచి స్నేహముతో మెలగుచుండిరి. హర్షవర్ధనుడు గ్రహవర్మ మరణమును, రాజ్యశ్రీ వృత్తాంతమును తెలిపినతోడనే దివాకర మిత్రుడు నిలువున నీరయ్యెను.

ఇంతలో అతని శిష్యులలో నొకడు పరుగుపరుగున వచ్చి 'గురువర్యా! అడవిలో నొకచోట ఒక కాంత మహాగ్ని రగిల్చి ప్రాణములను బాయ నుద్యుక్తయైయున్నది తమరు దయచేసి ఆమె ఆత్మహత్య చేసికొనకుండ నివారింపగోరెదను' అని చెప్పెను. ఈ సమాచారము వినుటతోడనే హర్షవర్ధనునకు ఆతురత హెచ్చెను. తోడనే అతడు దివాకరమిత్రునితో బయలుదేరి వేగులు దంగెళ్ళుగ ద్రొక్కుచు శిష్యుడు చూపినదారిని పోయెను.

అచ్చట వారికి స్త్రీల ఆర్తనాదములు వినవచ్చెను. అక్కడ రాజ్యశ్రీ మహాగ్నిజ్వాలలయందు దూకుటకు ప్రయత్నములో మూర్ఛపోయెను. ఆస్థితిలో హర్షవర్ధనుడు ముందుగా పోయి చెల్లెలి ముఖమును తన మృదుహస్తములతో నిమిరెను. ఆ మృదుస్పర్శకు రాజ్యశ్రీ మూర్ఛ తెలిసి, సోదరుని గుర్తుపట్టెను. అప్పుడామెకు పట్టరాని విచారము వచ్చెను. హర్షవర్ధనుడామెను అనేకవిధముల అనునయించెను. ఆమె చేయిపట్టుకొని అతడామెను అగ్నికాష్ఠముల చెంతనుండి తీసికొనివచ్చి ఒక చెట్టునీడ విశ్రమింపజేసెను. ఇంతలో దివాకరమిత్రుడు తన

శిష్యునిచే దాహోదకమును తెప్పించెను. ఆ నీటినిత్రావి రాజ్యశ్రీ కొంచెము సేదదేఱెను.

అప్పుడు హర్షుడు ఆమెతో 'చెల్లీ! ఈ పుణ్యమూర్తికి నమస్కరింపుము. ఈయన నీపాలికి రెండవ హృదయము. మనకు గురువు' అని చెప్పెను. దివాకరమిత్రుడు తన భర్తకు బహిఃప్రాణమని తెలిసికొనిన తోడనే రాజ్యశ్రీకి అతని యందు గల భక్తి గౌరవము ఇబ్బడియయ్యెను

'పూజనీయులగు తమరు దయచేసి మరణ ప్రయత్నమునుండి నన్ను మరలించినారు. కావున తమరు నాయందు నెనరుంచి ఈ నా దౌర్భాగ్య జీవనమును బౌద్ధ సన్యాసినినై గడపుటకు అనుజ్ఞనొసగుడు' అని రాజ్యశ్రీ ప్రార్థించెను

దానికి దివాకరమిత్రుడిట్లు చెప్పెను 'బిడ్డా' నీవిప్పుడు తాత్కాలికమైన ఆవేశమునకు వశవర్తినివై యున్నావు. హర్షవర్ధనుడు నీ సంరక్షకుడు ప్రస్తుత స్థితిలో నీకు గురువైనను, తండ్రియైనను అతడే. అతని అనుమతిలేనిదే ఏమి చేయుటకును నీ కధికారము లేదు.''

అందుమీద రాజ్యశ్రీ హర్షుని అనుమతి కోరెను. అప్పుడు హర్షుడు ఆమెతో నిట్లు పలికెను: 'చెల్లీ! నాయదృష్ట వశమున. మృత్యుముఖమునుండి నిన్ను రక్షించితిని ఇప్పుడే నేను నీతోడి యెడబాటునకు సహింపలేను. మనకింత కష్టము తెచ్చిన మాళవరాజుని మనసోదరుడు మట్టుపెట్టినాడు. మన సోదరుని మట్టుపెట్టిన శశాంకుడు ఇంకను జీవించియున్నాడు. ఆతనిని జయించి అనంతరము నీవును, నేనును బౌద్ధాశ్రమము స్వీకరింతము అంతవఱకు నీవు నాచెంత నుండి నాకు సోదరీసుఖమును కలిగింపుము'

అందుమీద రాజ్యశ్రీ సోదరుని వాక్యములను త్రోసిపుచ్చలేక పోయెను. అంత వారిరువురును దివాకరమిత్రునికడ సెలవుతీసికొని బయలుదేరి కన్యాకుబ్జమునకు వచ్చిరి.

గ్రహవర్మకు సంతతిలేనందున ఆ రాజ్యమునకు రాజ్యశ్రీ ఉత్తరాధికారిణి యయ్యెను. అచ్చటి రాజ్యసభవారు తమకు హర్షవర్ధనుని రాజుగమ్మని కోరిరి. కాని తన సోదరిని కాదని తానా రాజ్యమును గ్రహించుటకు హర్షవర్ధనుడు అంగీకరింపలేదు. ఆ రాజ్యమందలి కార్యముల నన్నిటిని ఆతడు తన సోదరియగు రాజ్యశ్రీ పేరనే జరిపెను. అగుటచే నంతటి నుండి స్థానేశ్వర కన్యాకుబ్జ రాజ్యములు ఒకటిగా కలసిపోయెను. హర్షవర్ధనుని రాజధాని స్థానేశ్వరమునుండి కన్యాకుబ్జమునకు మార్చబడెను.

పువ్వుబోడులు పువ్వులు

'పుష్పములవలె ఆ దంపతుల జీవితాలు సుందరతరాలు, సుగంధపూరితాలు కావాలని మన పెద్దలు అట్టి సమయాలలో ఈ విధమైన అలంకారాలు ఏర్పరచి వుంటారు.'

స్త్రీకి పువ్వుబోడి అనే పర్యాయపదంవుంది. ఆపువ్వుబోడుల జీవితంలో పువ్వులు వినియోగ ప్రాధాన్యాన్ని పొందుతూ వున్నాయి.

స్మరింపదగిన అనేకమైన ఉత్సవ సమయాల్లోనూ, జీవిత ఘట్టాల్లోనూ పుష్పాలు ప్రముఖస్థానాన్ని వహిస్తూ వున్నాయి.

పువ్వులు లేనిదే హిందూ దేశంలో ఏభాగంలో కాని, ఏకాలంవారిలో కాని దేవపూజ పూర్తి కాదు.

చిరకాలంగా భారతదేశంలో పెరుగుతూవున్న పుష్పజాతులు పెక్కు వాటి సువాసనకు పేరుకెక్కి వున్నాయి. మన పూర్వులు పుష్పాల విషయంలో వాటి అందం కంటె వాటి సుగంధం ఎక్కువ వరణీయమైందిగా పరిగణించి వున్నారు.

భారతీయుని జీవితంలో అనేక ఘట్టాల్లో పువ్వులు వినియోగిత మవుతూ వున్నాయి.

పండగలలో, పూజలలో, మతికర్మలలో వాని వాడకం విస్తృతమైవుంది.

అవి లేనిది దేవపూజ సమగ్రం కాదని ఈవరకే చెప్పివున్నాము కదా!

కొన్నికొన్ని పూవులు కొందరు కొందరు దేవతలకు ప్రత్యేకము ప్రియమైనవై వున్నాయి. ఉదాహరణముగా కాళికాదేవికి దాసాని జాతి పూవు ప్రియతమమై వుండడం పేర్కొనవచ్చును.

పూరీలో జగన్నాథస్వామి ఆలయపు ఆవరణలో పెద్ద పూలతోట వుంది. దేవపూజకు అర్హమైన పువ్వుల ఉత్పత్తికోసమే ఆ తోట ప్రత్యేకింపబడివుంది.

ఉదయమయ్యేసరికి ఆతోటలో వేలకొలది పువ్వులు విచ్చి వుంటాయి. అవి అన్నీ పండాలచే దేవపూజకు వినియోగిత మవుతూ వుంటాయి.

ఆతోట కేవలమూ ఇందుకొరకే ప్రత్యేకింపబడి వుంది. చాలామంది స్త్రీ పురుషులకు ఆతోట పని కలిపిస్తూవుంది. మొక్కల మొదళ్లలో బాగుచేయడమూ, వాటికి నీళ్ళుపోయడమూ, ప్రొద్దున్నే పువ్వులుకోయడమూ, వానిని చిన్న పెద్ద వరుసను ఏర్చి దండలుగా గ్రుచ్చడమూ- ఈపనులలో ఎంతోమంది పర్యాప్తులై వుంటారు.

హిందూ దేశంలో పూర్వం ప్రతి దేవాలయానికి అనుబంధంగా కొన్నో, గొప్పో ఇట్టి ఉద్యానవనాలు వుండేవి.

ఉత్తర హిందుస్థానీయుల్లో ప్రత్యేకమూ పూలపండగ అనేపర్వం ఒకటి వుంది.

రాధాకృష్ణుల పునస్సమాగమోత్సవాన్ని జరిపే పర్వదినమది, దీనికి ఝూలానా పూర్ణిమ అని పేరు. దీనినే పూలపండగ అని కూడా చెబుతారు.

వర్షాకాలంలో పూర్ణిమనాడు ఈ పర్వం జరుగుతూవుండడం చేత అప్పట్లో ఆకాశం మేఘాచ్ఛాదితమైవుంటుంది. చంద్రుడు మేఘాలలోనుంచే ప్రకాశిస్తూ వుంటాడు.

కన్నెలకిలో కలుషితమైవున్న వదనాన్ని వెలిగించే చిరునవ్వులాగున అప్పటి చంద్రుని వెలుగు చాలా దర్శనీయమై వుంటుంది.

ముతక సామెతలు

రాజుకి మూక - చేనికి వాక.

కన్నుపోవడానికి కాటుక పెట్టుకున్నట్లు.

మోటసేద్యం- మూలనష్టం.

అవ్వవడికింది తాత మొలతాటికి సరిపోయింది.

అట్టి ఒక పున్నమ రేయి తమ చెలికత్తె రాధకు కృష్ణునితో పునస్సమాగమమైనందుకు బృందావనగోపికలు ఆనందోద్వేలితలై బృందావనంలో పూలతో అలంకరించిన ఒక ఉయ్యాలకట్టి అందు రాధాకృష్ణులను వుంచి వూపారు.

రాధాసహితుడై ఉయ్యాల ఊగుతూనే శ్రీకృష్ణుడు వేణుగానం ఆలాపించేడు. ఆసమయంలో గోపికలు రాధాకృష్ణులమీద పూవులను చల్లారు.

ఆ ఆనందసమయాన్ని స్మరిస్తూ కృష్ణభక్తులు ఏటేట ఇప్పటికి కూడా ఝూలాలానాపున్నమ పండగని జరుపుతూ వుంటారు. ఆనాడు ఉపయోగితమయ్యే పువ్వులకు లెక్కేలేదు. పుష్పసౌందర్య సందర్శనం చేయాలంటే ఆ పర్వాన్ని చూచి తీరాలి.

❀

ఉత్తర హిందూస్థానపు పెళ్ళిళ్ళలో మంత్రపూతంగా అగ్నిసంస్కారం జరుగుతూవుండగా ఆ అగ్నిలో కొన్ని పువ్వులు వేస్తారు. కొత్తగా జీవయాత్ర ప్రారంభిస్తూ వున్న ఆతరుణ దంపతుల జీవనమార్గం అందువల్ల ప్రకాశమాన మవుతుందని వారి నమ్మకం.

ఈ వివాహబంధంలో ఒకరిని ఒకరము మీరి నడవమనే ప్రమాణం తీసుకునే సమయంలో వరుని కుడిచేయి, వధువు కుడిచేయి పూలదండలతో కడతారు.

వధూవరులు ఒండొరుల పూలదండలు మార్చుకోవడంతో వివాహకాండ పూర్తి అవుతుంది.

❀

వివాహానంతరం జరిగే తంతుల్లో పూలసెజ్జ తంతు ఒకటి. ఇది సాధారణంగా వివాహానంతరం మూడోనాడు వరునియింట జరుగుతుంది. ఆనాడు ఆనూతనదంపతులు తొలిసారి ఏకశయ్యాగతులయి నిద్రిస్తారు.

ఆనాడు వారి గది, శయ్య పూలదండలతో అలంకృత మవుతాయి. శయ్యనిండా పూలు వెదజల్లుతారు. పెళ్ళికూతురు పూవులతో అలంకరింపబడి గదిలోకి కొనిరాబడుతుంది. పుష్పములవలె ఆదంపతుల జీవితాలు సుందరతరాలు, సుగంధపూరితాలు కావాలని మన పెద్దలు అట్టి సమయాల్లో ఈ విధమైన అలంకారాలు ఏర్పరచి వుంటారు.

❀

మరణించిన పుణ్యస్త్రీని పూలపాలకీమీద తీసుకువెళతారు. ఆమె శవాన్ని పుష్పాలతో అలంకరిస్తారు. ఆశవపు మెడలోనూ, ముంజేతులకు జపాపుష్పమాలలు వుంచుతారు.

❀

అలంకరణం విషయంలో పువ్వుబోడులకు పువ్వులు అత్యంత ప్రియతమమైనవై వున్నాయి.

పుష్పాలలోని వర్ణోన్మీలనం అత్యంతాకర్షణీయమై వుంటుంది. నల్లటి జుట్టులో పాల తెల్లని మల్లెపూవులుకాని, పసుపు పచ్చని చామంతి పూవులుకాని, ఎర్రని మందార పూవులుకాని పెట్టుకుంటే పొడసూపే అందం అనిర్వాచ్యమైనది కదా!

జన్మదినోత్సవం

'నేను ఎనభైఏళ్ళ వృద్ధుణ్ణికాను. ఇప్పుడు నేను ఎనభైఏళ్ళ యువకుణ్ణి. ఈజన్మదినోత్సవం తరవాత నేను ఏటేట జన్మదినోత్సవం చేసుకోను. ఇక మీద నేను ఐదేళ్ళ కొకసారి జన్మదినోత్సవం చేసుకుంటాను.'

—*Sir Thomas Lipton*

కళాజీవి కన్నీళ్లు

[చిన్న కథ]

'దెబ్బ తిన్న హృదయానికి కన్నీళ్ళు అమృతోదకం అంటారు కదా! పోనీ హాయిగా హృదయం తేలిక అయ్యేట్లు కడుపునిండేక నీళ్ళయినా కార్తామంటే అవీ సమయానికి రావు.'

రచయిత.

బూర్గుల రంగనాధరావు

౧

పరుగెత్తుతున్నాయి పగళ్ళూ రాత్రులూ. ఒకటి తర్వాత ఒకటి! వారాలు, నెలలు సంవత్సరాలు! నిరర్థకంగా వెళ్ళిపోతున్నది కాలం. అమూల్యమైన జీవితపు గడియలు నిష్ఫలంగా కొట్టుకపోతున్నాయి- ఎటర్నిటీ లోకి. ఏం చేస్తున్నట్టు? ప్రపంచంలోకి వచ్చి యేమి సాధించుకొన్నట్టు? ఏం ఆనందం అనుభవించాను? ఏం ఆనందం యితరులకు యివ్వగలిగాను? ఈరోజు లిట్లా పోతూ వుంటే ముసలితనం, మృత్యువు నన్ను దగ్గరికి లాక్కుంటూవుంది. ఏమీ తోచదు. అంతా వ్యర్థం, బద్ధకం, అశాంతి, అతృప్తి... పోనీ హాయిగా హృదయం తేలిక అయ్యేట్లు కడుపునిండా కన్నీళ్ళయినా కారుస్తామంటే అవీ సమయానికి రావు... దెబ్బతిన్న హృదయానికి కన్నీళ్లు అమృతోదకం అంటారు కదా...'

ఇట్లా విలపిస్తున్నాడు శ్రీధరశాస్త్రి.

అతనికే తెలియదు అతని హృదయం యెందుకింత అసంతృప్తి, ఆవేదనతో బాధపడుతున్నదో.

దాని నైజగుణమా?...

అందరు కళాజీవులకి మల్లేనే అతనూ తన వ్యక్తిత్వాన్ని మామూలు ప్రపంచాన్ని అధిగమించిన భావనావీధుల్లో ప్రతిష్ఠించుకోజూస్తాడు.

యాదార్థ్యంలో పడి, దానితో తృప్తిజెంది రొమాన్సును పోగొట్టుకుంటాడా మామూలు మనిషివలె?

ప్రొద్దున్నే హాయిగా దిక్కులను చప్పరిస్తూ వచ్చే యెండపొలపులూ, వెచ్చని మధ్యాహ్నాలు, మధురమైన వెన్నెలరాత్రులూ, గంభీరమైన నిశీథాలు గడిచిపోతూంటే, 'అయ్యో వ్యర్థమవుతున్నాయే' అని గుండె కొట్టుకుంటాడు. వెలుపల వర్షం కురుస్తుంటే చల్లని ఆహానవాసన గాలి పీలుస్తూ, యేమో కొత్త ఉత్సాహంతో గడచిపోతున్న గడియలకు దిగులుపడతాడు. వీటి అన్నింటివలన కలిగే కమ్మని బాధకు కారణమేమి?

కళాజీవి కావడమే కారణమా? లేక దారిద్ర్యమా?...

ఈవిధమైన గోలలో రెండులో తల కుర్చీ పక్కమీద ఆరాటపడుతున్న శ్రీధర్ గదికి అతని భార్యవచ్చి, అలా పడుకున్నందుకు కారణంగూడా అడగకుండా బీరువాలోనుంచి గోదోజాకెట్టు తీసుకుని వెళ్ళిపోయింది. ఆమె యీ దారుణమైన అశ్రద్ధను చూసి అతను మరీ నొచ్చుకున్నాడు. ఈ అశ్రద్ధ ఆనాటిదే కాదు. వారి వివాహమైనప్పటినుంచీ వున్నది.

తన అర్ధాంగి, సహభాగిని అయిన ఆమె, తన బాధల్ని తన అనుమానాలనీ, తనపగటి కలల కలతనూ యెందుకు పంచుకోదు? పంచుకునే యిష్టంలేకపోతే మానే, అసలు వాటిని అర్థంచేసుకునే ప్రయత్నమేనా, ఎందుకు చేయదు? ఇది మరీ ఘోరమైన విషయం!

తన తలిదండ్రులు, చివరికి ఎం. ఏ. పాసైన తన అన్నగూడా తనబాధల్ని తెలిసికో ప్రయత్నించరు.

డబ్బుగూడా పుష్కలంగా లేదు- యిష్టంవచ్చినట్టు వెదజల్లి ఆనందం, తృప్తి కొనుక్కోడానికి.

ఇలాంటి దుర్భరమైన కుటుంబ పరి

స్థితుల్లోనుంచి తప్పించుకుని యే అల్మోరాకో, అడయార్‌లాంటి కళాక్షేత్రానికో వెళ్ళ నిశ్చయించాడు శ్రీధర్.

ఈ రెండుచోట్లకూ వెళ్ళ సాధ్యం కాకపోతే, సుస్థాపితమైన యే ఫిల్ము కంపెనీలోనైనా చేరదలచాడు.

ఏదో అవ్యక్తమైన ఆదర్శాన్ని అందుకునేటందుకు అతని ఆత్మ యెగిరిపడుతూంది. అత్యున్నతమైన కళాశిఖరాల్ని యెక్కాలని అతని హృదయం ఉఱ్ఱూతలూగుతూంది. ఎంత యోచించినా అతనికి దారి కనబడలేదు.

౨

ఆ రాత్రి యింట్లో భోజనంచేయక, హోటల్లో అరకప్పు కాఫీమాత్రం తాగి ఒక్కడే ఓ నిర్జనమైన మైదానంలోకి వెళ్ళి కూర్చున్నాడు.

వెన్నెల ప్రశాంతంగా వుంది. దూరపు కొండలచుట్టూ మంచు పొగలు పాముల్లాగు చుట్టుకుంటున్నాయి. చలిగాలి విముక్తాత్మవలె కొబ్బరిచెట్ల కొమ్మలతో ఆడుకుంటున్నది. తన కాంతిని తానే దిగ్భ్రమ జెందినట్లు చంద్రుడు వెట్టి లోకాన్ని ఆశ్చర్యంతో చూస్తున్నాడు.

శ్రీధరుని యోచనాపరంపర ఆగలేదు. మత్తుగా పచ్చికమీద పడుకున్నాడు. కొంచెందూరంలో యేదో అలికిడి వినవచ్చింది. మళ్ళీ అదేచప్పుడు; ఇంకా స్పష్టంగా వినుపిస్తున్నది. ఓ స్త్రీకంఠం యేడుస్తూన్నట్టుంది. తాత్కాలికంగా తనబాధను మరచి, అతను ఆమె వైపు వెళ్లాడు. ఆమెను పోల్చుకుని ఆశ్చర్యచకితుడయి 'మీరా!' అని పలకరించాడు.

ఆమె మాట్లాడలేదు.

తేలుమందు

నల్లగుడ్డను బాగుగా కాల్చి దానిని బెల్లములో చేర్చి బాగుగా నూరి వొక కానీ (1 పైసా-కాలణా-లొత్తడబ్బు) వెడల్పుగా బిళ్ళలుచేసి వుంచుకొనవలెను. తేలు కుట్టినవెంటనే ఒకబిళ్ళను తీసి కుట్టినచోట పెట్టి నొక్కినచో అది బిగుసుకొనిపోవును. తరువాత క్రమముగా బిళ్ళ కరుగుచుండును. విషము తగ్గుచున్నదనుటకిది గురుతు. బిళ్ళపూర్తిగా కరుగుసరికి బాధ పూర్తిగా తగ్గును.

'ఎందుకు యేడుస్తున్నారు? యిట్లా వచ్చారేం?' అన్నాడు.

'ఏమీలేదు' అని కళ్లుతుడుచుకుంటూ విచారం దిగమింగ ప్రయత్నిస్తూ ఆమె సమాధానం చెప్పింది.

అనసూయను శ్రీధర్ చిన్నప్పటినుంచీ యెరుగును. ఆమె కిప్పుడు పాతికేళ్లుంటాయి. భర్తపోయి నాలుగేళ్ళయింది. ఆమెతండ్రి యీకాలపువాడవుటచే ఆమెకు పునర్వివాహం చేయ నిశ్చయించి కృష్ణశర్మ అనే ఒక యువకుడిని ఒప్పించాడు కూడాను. కృష్ణశర్మను మళ్ళీ పెళ్లిచేసుకోవాలని అనసూయకు కూడా వుంది. ఈసంగతి శ్రీధరుకు కూడా తెలుసు...

కాని ఆమె దురదృష్టంవల్ల కృష్ణశర్మ ఓ కమ్యూనిస్టు కుట్రకేసులో నిందితుడయ్యాడు. ఈ సంగతికూడా శ్రీధరుకు తెలుసు. కాబట్టి, ఆమె దుఃఖానికి అతడేమైనా కారణమేమో అనుకుని, 'శ్రీకృష్ణమూర్తి గారి కేసు యేమయింది' అని అడిగాడు.

'నాలుగేండ్లు. కఠినశిక్ష ..ఈ రోజే పేపర్లో వచ్చింది.'

కొంచంసేపు యిద్దరూ నిశ్శబ్దం! ఆమె, తనను తాను ఓదార్చుకుంటున్నట్టు గ్రహించి, 'ఈ నాలుగేళ్లూ యేదైనా ఉద్యోగంచేయకూడదా మీరు?' అన్నాడు శ్రీధర్.

'ఉద్యోగం నాకెవరిస్తారు' అంది అనసూయ కొంచెం ఆశ్చర్యం కనబరుస్తూ.

'సినీమాలో... అంటే మీరేమీ అనుకోకండి...సంసార స్త్రీల...'

'—అందుక్కాదు. కాని నన్నెవరు తీసుకుంటారు?' అని తేటనవ్వుతో మళ్లీ ప్రశ్న.

అనసూయ చాలా అల్లరిపడ్డది భర్త పోయినప్పటినుంచి. నిజంగాకూడా ఆమెకు తన జీవితంపై అసహ్యం కలిగింది. తను నిగ్రహంలేక గూఢంగా చేస్తున్న 'పాపాల'కు ఆమెకే రోతకలిగింది. కాని కృష్ణశర్మ తనకొక గౌరవం, భార్యాత్వంయిచ్చి తన కోరికల్ని పూర్తిచేయడానికి ఒప్పుకున్నందుకు చాలా సంతోషించింది.

కాని యిహ వారంరోజులకు పెళ్లి అవుతుందనగా అతడు అరెస్టు కావడం, అతనికి నాలుగేళ్ళ శిక్ష విధింపబడడం, ఆమెకు చాలా బాధకలిగించాయి.

అందుచేతే ఆమెకూడా ఆరోజు యేమీ పాలుపోక అక్కడికి వచ్చి కూచుని యేడుస్తూవుండింది.

కాని శ్రీధరుడు ఆడిన మాటలను వినేటప్పటికి ఆమెకు కొత్త ఆశలూ, కొత్త కోర్కెలూ విజృంభించాయి. ఈ నాలుగేళ్లూ సినిమాలో చేరిపోవాలనుకుంది. తరువాత ఏలాగో కృష్ణశర్మను

వివాహం చేసికోవచ్చు. ఇదీ ఆమె సంకల్పం.

అనసూయను తనతో పట్టణం తీసికెళ్ళి ఆమెద్వారా తామూ ఒక ఫిలింకంపెనీలో చేరదలచాడు శ్రీధర్ అంతే:

తనమూలంగా కాని, తను చేరిన కంపెనీమూలంగా కానీ ఆమె యిష్టానికి యేమీ వ్యతిరేకంగా అనాచారాలు జరుగకండా ఆమెను తనకూతురుగా కాపాడాలనే ఆదర్శంగట్టిగా పెట్టుకున్నాడు శ్రీధర్. ఈనాలుగేళ్లు బాగా డబ్బుగడించి కృష్ణశర్మ వచ్చాక అతణ్ణి పెళ్లాడి ఆమె ఒక యింటిది కావడానికి బాగా వీలవుతుందని శ్రీధర్ చిత్తంలో తలపోశాడు.

తన ఉన్నతాదర్శం నెరవేరేకొఱకు, కళకోసం ఆమెను ఒక సాధనంగా తీసుకోడంలో శ్రీధరుడికి నీచత యేమీ కనుపించలేదు.

'అంతే చూడండీ! మీకూ మనోవ్యాకులత కాస్తా తగ్గుతుంది. ఆ నాలుగేళ్లు కొంచం సులువుగా నేగడుస్తాయి. మన యిద్దరం ఒకేయింట్లో వుండవచ్చును. నేనూ వెళ్తాను చిత్రరంగంలోకి' అని తన మానసిక పరిస్థితిని, తన అశక్తతను, ఉన్నతాదర్శాలను, కళోద్ధరణాభిలాషనూ, అన్నీ ఆమెకు నచ్చచెప్పాడు చివరకి. 'అన్నిటికన్నా ముఖ్యంగా మనం ఈ ముసలాళ్ళ సహవాసంనుండి విముక్తినందుతాము. నిర్లిప్తులై వున్న బంధువులకు దూరంగావుంటాము. పైగా స్వతంత్రంగా జీవిస్తాము. అప్పుడే మన సహజశక్తులు సంపూర్ణవికాసం పొందుతాయి' అన్నాడు.

శ్రీధరుడి అభిప్రాయాలు, అతని చిత్తవృత్తి తెలుసుకున్నాక అతనిమీదజాలి, ఒకవిధమైన గౌరవభావం యేర్పడ్డాయి అనసూయకు.

'అయితే రేపే తెల్లారకట్ల మేల్లో వెళ్ళిపోదామా?' అన్నాడు.

'సరే. కాని మీదగ్గర సరిపోయేంత డబ్బుందా?' అంది ఆమె.

'ముప్ఫయిరూపాయలున్నాయి' శ్రీధర్ అన్నాడు.

'నేనోహ నూరు రూపాయలు తేగలను... స్టేషనువద్ద కలుసుకుందాము.'

'తప్పకుండా రండేం?' అంటూ శ్రీధర్ మరోక్షణం ఆగకండా వెళ్తూంటే, 'నేనూ వస్తున్నాను. ఆమలుపుదాక కలిసి వెళ్లొచ్చు' అని ఆమే అతనితో వెళ్లింది.

3

రాయపేటలో ఓయిల్లు అద్దెకు తీసుకుని వున్నారు శ్రీధరూ, అనసూయా.

ఇద్దరూ తమతమ భావికార్యక్రమాల్ని తెలుపుతూ తమతమ యిళ్లకు ఉత్తరాలు వ్రాశారు.

శ్రీధరు భార్య తననూ తీసికెళ్లమని ప్రార్థిస్తూ జవాబువ్రాసింది.

అనసూయతండ్రి, మొదలు కొంచెం కోపపడ్డాడు. కాని తనకూతురు యింత ధైర్యంగా తన భావిజీవితాన్ని తానె నిర్ణయించుకుని, కృష్ణశర్మజేల్లోనుంచి వచ్చేదాకా నిరీక్షిస్తుందనుకుని యేమీ చర్య తీసుకోకండా వూరుకున్నాడు.

ఆరు మాసాలు గడచిపోయాయి. అనసూయ, దినదినం తారాపథానికి యెగురుతూ చిత్రాంబరవీధిలోని సూర్యచంద్రుల్లాంటి నిర్మాతలతోనూ, దర్శకులతోనూ చనువుగావుంటూ ఆ చనువుతో తనకుతాను లోకువచేసుకుంది. తనను కాంక్షించినవాడికల్లా లొంగిపోయింది. తన ఆరోగ్యం స్త్రీత్వం గౌరవం పూర్తిగా పాడుచేసుకుంది.

అనుక్షణం ఆమె లోపాలు బాగా స్పష్టమౌతున్నకొద్దీ ఆమెలోని ఆకర్షణమీద, సుగుణాలమీది గౌరవం తక్కువౌతోంది శ్రీధరుడికి.

ఆమె, యెంతో మంది చేతుల్లో తన యవ్వనపుష్పాన్ని పిప్పి పిప్పి చేయించుకుంది...

ఆమె యింక శ్రీధర్ చేతుల్లో లేదని తెలిసికొని ఆమె అవసరంవున్న అందరూ అతన్ని నిర్లక్ష్యంచేయసాగారు. శ్రీధరు యేమైనా అంటే సినీమా కంపెనీలో అతనికి వున్న చిన్న ఉద్యోగం కాస్తా వూడేలాగుంది. అతను అనుకున్నట్లు అతనికి గొప్పగొప్ప కళాజీవులతో- స్నేహం అటుండగా- వాళ్లెవరూ అతనివంక చూడనైనా చూడరు. నటులతోగాని, కవులతోగాని, యితర కళాభాయీ లెవరితో కాని అతనికి పరిచయం కలుగలేదు. తనలాంటి మూడోరకపు కథకుడితో ఒకడితో తప్ప స్త్రీలతో అసలే పరిచయంలేదు. ఆ ఫిల్ముకంపెనీలోని అరవగుమాస్తా కన్నా తనను అధ్వాన్నంగా చూస్తున్నారు అందరూ. అనసూయ అసలు శ్రీధరుకు కనపడడమే కష్టమైపోయింది. ఆమె నడవడిని రెండుమూడుమార్లు మందలిస్తే ఆమె బాగా నాల్గువటక్కారాలు పెట్టింది.

చివరకి ఓనాడు పొద్దున్న. శ్రీధర్ వార్తాపత్రిక చదువుతూ కూర్చుంటే, అతనికి ఆరోజున ఆమె స్వయంగా కాఫీ తెచ్చియిచ్చి, తానొక కప్పు తీసుకుంటూ, అతని పక్కనే కూర్చుని, కొంచెం రుద్ధకంఠంలో యిలా ప్రారంభించింది,

'నేను. యస్. వి. రావు — అంటే మన సహాయదగ్గరులతో వారి యింటికి వెళ్లిపోతాను. అయినా, నేనూ వివాహం చేసుకుంటున్నాము. ఇప్పుడు వారొచ్చి నన్ను తీసుకెడతారు.'

'అయితే కృష్ణశర్మ...'

'ఇహ కృష్ణశర్మను...అతనికీ నాకూ యేమీ సంబంధంలేదు'

'నామాట ఒకటి వినండి. మీరు...'

'ఇది నా కడపటి నిశ్చయం. మీ రేమి చెప్పినా వినేదిలేదు ... క్షమించండి...మీకు నాకృతజ్ఞత. మీవల్లనే నేను యింత ఉన్నతిస్థానానికి వచ్చిన మాట వాస్తవం; ఆసంగతి మరవను. మీకు నేను యేమీ సహాయంచేయలేక పోయాను, కాని రావుగారు స్వంతంగా ఓపిక్చరు త్వరలో డైరెక్టు చేయనున్నారు. అప్పుడు...'

'మీ కృతజ్ఞత నాకేమీవద్దు.'

'ఈరూపాయలు మీవద్ద ఉంచండి. మీకు యింకా అవసరమైనప్పుడల్లా నా యథాశక్తి సహాయంచేస్తాను' అని వంద రూపాయల నోట్లు రెండు బల్లమీద వుంచింది.

శ్రీధర్ తీసికోలేదు.

ఆమె బ్రతిమాలుతోంగి తీసికోమని.

ఇంతలో రావు వచ్చాడు.

వెంటనే తన సామాను సర్దుకొని, శ్రీధరుకు గుడ్‌బై కొట్టి ఆమె వెళ్ళిపోయింది.

ఎంతో ఉన్నతాదర్శం పెట్టుకుని తనవెంటవచ్చి అనసూయ యిలా మారిపోవడం, కృష్ణశర్మను వివాహం చేసుకుని బాగుపడబోయే అనసూయ తనవల్లనే కృష్ణశర్మను మరచిపోవడం, మళ్ళీ చూస్తే తనస్థితి యెప్పటివలెనే వుండడం శ్రీధరు హృదయానికి మెరుపు దెబ్బ తగిలినట్లు ఐంది.

అతని ఆశలన్నీ భస్మమయ్యాయి. ఆవేళే అతడు తనఊరికి ప్రయాణం కట్టాడు.

తను కంటూవుండిన కలలుకూడా యీవిధంగా పరిణమించడం, కళాజీవిని అవుదామనుకున్న తన పొరపాటు. ఓ సామాన్య స్త్రీ- అనసూయ- గౌరవంగా గడుపబోయే జీవితాన్ని వదిలిపెట్టి నైతిక పతనాన్ని పొంది తనమూలంగా గొప్ప ఆర్టిస్టు కావడం...అంతా అతనికి ఒక విచిత్రానుభూతిగా అయింది.

పిచ్చి కలలు కన్నందుకు తనుతాను నిందించుకుంటూ శ్రీధర్ మేలులో కూచున్నాడు.

ఐరిష్ జాతీయ వీరుడు

డీవెలరా బాల్యం

ఐర్లాండుకు స్వాతంత్ర్యం సముపార్జించిన డీవెలరా ఐర్లాండులో పుట్టలేదు. అతని తండ్రి ఐరిష్ జాతీయుడు కాడు. తల్లిమాత్రం ఐరిష్ జాతిది. ఐర్లాండు జాతీయురాలికి పుట్టినందుకు అతడు ఐర్లాండు దేశపు దాస్యాన్ని బాపి లోకపూజ్యుడైనాడు.

రచయిత.

కొత్తపల్లి శ్రీరామమూర్తి, యల్.యమ్.ఇ.

అఖండజవసత్వములుకల బ్రిటిషుసింహము నోటచిక్కిన మాతృదేవిని — ఐర్లాండు దేశాన్ని — విడిపించిన మహావీరుడు డీవెలరా. విడిపించుటే కాదు ఈ ప్రచండ యుద్ధసమయంలో నేటివరకు దానిని తటస్థరాజ్యంగా నిలబెట్ట కలిగాడు. ఇప్పుడు కాని యుద్ధ తీవ్రత ఆ దేశమును అవరించింది. అమెరికన్ సేనలు ఉత్తర ఐర్లాండు భాగంలో కాలూదినవి. ఇప్పుడు అతడు ఏదో ఒకపక్షం వహింపక తప్పదు. గర్భశత్రువుగా భావించే ఇంగ్లీషువారితో చెయికలుపుతాడా ? లేక ప్రపంచాన్నంతను ఒక్కముద్దగా కబళించాలనుకునే హిట్లరుపక్షం వహిస్తాడా అన్నది పెద్ద సమస్య. అతని జీవితచరిత్ర పరికిస్తే ఐర్లాండును విభజించి పాలిస్తున్నందుకు బ్రిటిష్‌వారి యెడల అతనికి మంచి అభిప్రాయం లేనట్టు తోస్తుంది. కాని అమెరికాపైనుండే ఆదరణవల్ల లొంగవచ్చును. ఏదైనా కాలపురుషుడు నిర్ణయింపవలసిన విషయమది.

బ్రిటిషువారి పాదఘట్టనలకు దద్దరిల్లే ఐర్లాండు దేశమునకు స్వాతంత్ర్యము సముపార్జించిన ఆ వీర శిఖామణి ఐర్లాండులో పుట్టలేదు. పుట్టకపోయినా, మాతృదేవి ఐరిష్ జాతీయురాలు కావడంచేత అతని రక్తము ముడికిపోయినది. ఐర్లాండు వనితకు జన్మించినందుకు ఫలం ఆమె జన్మభూమికి స్వాతంత్ర్యం సంపాదించుట తన కర్తవ్యమనుకున్నాడా దీక్షాపరుడు.

అతని జననమును గూర్చిన విషయములు అతి విచిత్రమైనవిగా వున్నాయి. అతనిపేరు అయిరిష్ పేరుకాదు. అతనిపేరు ఫ్రెంచి, స్పెనిష్ శబ్దముల మిశ్రమంగా వుంది. ఆ పేరునుపట్టి అతడు ఐరిష్ దేశానికి పరదేశీయుడే అనిపిస్తుంది. కాని ఐరిష్‌జాతిని పరదాస్యము నుండి విముక్తిగావించిన నేత అతడే.

మహాత్ముల బాల్యములవలెనే అతని బాల్యముకూడా గాఢతమః పటలముచే నిబిడీకృతమైవుంది.

1916 లో యీస్టరు సమయంలో అకస్మాత్తుగా విజృంభించిన ఐరిష్ విప్లవంతో అతని కీర్తి చంద్రికలు వికసించాయి. మృత్యుగహ్వరంనుండి విధికృతంగా తప్పించుకున్న నాటినుండి నేటివరకు అతని యశఃకాంతులు దినదిన ప్రవర్ధమానంగానే పెరుగుతున్నవి.

ఏమోన్ డివెలరా 1882-వ సంవత్సరం అక్టోబరు 14-వ తేదీని అమెరికాలోని న్యూయార్కు మహానగరంలో పుట్టాడు. అతడు పుట్టేసరికి తండ్రికి ముప్పయ్యోయేడు. అతనిపేరు వివియాన్ డివెలరా. వివియాన్ స్పెయిన్ దేశాన్నుండి అమెరికా వలసవచ్చాడు. వలసకు రాకపూర్వం స్పెయిన్ దేశంలోని పిరనీస్ పర్వతములకు దక్షిణాన్నివున్న బాసక్వోరాష్ట్రంలో నివసించేవాడు. వివియాన్ డివెలరా తండ్రి

స్పెయిన్ సైన్యంలో ఉన్నతో ద్యోగిగా వుండేవాడు అతని పేరు అంటే మన కథానాయకుని తండ్రికూడా స్పెయిన్ వనితే వివియాన్ డివెలరా సంగీతం చెప్తూ వుండేవాడు. సంగీతం చెప్పేవానిగానే అమెరికా దేశం చేరాడు. అక్కడ కేతరన్ కోల్ కూతురితో పరిచయభాగ్యం కలిగింది. ఆమెకూడా అమెరికా వలసవచ్చింది. తుదకు వారిద్దరు వివాహం చేసుకున్నారు. ఆమెది ఐర్లాండులోని బ్రూని అనే గ్రామం. అది లిమరిక్ రాష్ట్రంలోనిది. ఆమె కుటుంబం అక్కడ వ్యవసాయంమీద జీవిస్తోండేది.

వారిదాంపత్యానికి ఫలంగా జనించిన కుమారునికి న్యూయార్కులోని సెంటు ఆగస్టు చర్చిలో ఎడ్వర్డు అని నామకరణం చేశారు ఆపేరునే ఐరిష్ భాషలో ఎమెన్ అంటారు.

1884-వ సంవత్సరాంతమునకు అనగా డివెలరా పుట్టిన రెండేళ్ళ లోపలే తండ్రి పరమపదించాడు. తల్లికి ఏమీ తోచింది కాదు. ఆమె తిరిగి పెళ్ళిచేసుకుంటే యీ కుర్రవాడు అడ్డమని తలచింది. అమెరికాలోనే కనెక్టికట్టు నగరంలో ఆమె సోదరు డొకడున్నాడు. పాట్రిక్ కో అనే అన్నగారు ఒకడు బ్రూనీలోనే వ్యవసాయం చేసుకుంటూ వున్నాడు.

ఆమెకు ఏమిచేయడానికి తోచని సమయంలోనే కనెక్టికట్టులో వున్న సోదరుడు ఐర్లాండు వెళుతున్నాడని వర్తమానము వచ్చింది. స్థానమాడబోతే తీర్థ మెదురైనట్లు అతనితో ఆబాలుని ఆమె అన్నగారివద్దకి పంపేసింది. ఆమె అమెరికాలోనే వుండిపోయింది. ఏడేళ్లు గడచాక తిరిగి పెళ్ళిచేసుకొంది. రెండో పెళ్ళికి ఆమెకు ఒక కూతురు, కొడుకూ పుట్టారు కూతురు పదేళ్లు పెరిగి చనిపోయింది. కొడుకు మతగురువు అయాడు.

ఈవిధంగా పుట్టుకవల్ల అతడు అమెరికా పౌరుడైనాడు. అతడు తిరిగి అమెరికాలో ఐర్లాండు రిపబ్లిక్ అధ్యక్షునిగా కాలుపెట్టాడు. అయితే అప్పటివరకు అమెరికాతో అతనికి ఏమీ సంబంధం లేదనుకోడానికి వీలులేదు. అతనిని కన్నతల్లి అమెరికాలో వుండుటవల్ల ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచునే వుండేవి. ఆమె 1932 లో చనిపోయింది.

మేనమామవద్దకు, అమ్మమ్మ వద్దకు వచ్చేసరికి అతనికి మూడేళ్లు కూడా నిండలేదు. అతని బాల్యం ఆపల్లెటూరి వాతావరణలోనే గడిచింది. కొంచం వయస్సు ముదిరాక బ్రూనిలోవున్న జాతీయ విద్యాలయానికి పంపారు. అక్కడ కష్టంమీద అతనిపేరు రిజిస్టరులో సరిగా వ్రాశారు.

అతనికి చదువంటే అపరిమితమైన ప్రీతి. అందులోను వీరగాథలంటే చెవికోసుకునేవాడు. అతడు తనివితీరా నెపోలియన్, రాబర్టు వాలెస్సు మొదలగు వీరవరుల గాథలు పారాయణచేసేవాడు.

చదవడమేకాదు ఐరిష్ జాతీయవీరుల గాథలు వ్రాస్తూవుండేవాడు. ఒకసారి పాట్రిక్ సారస ఫీల్డు అను ఐరిష్‌వీరుని గురించి వ్యాసం రాసాడు అతడు అతి చురుగ్గా చలాకీగా ఆటలాడేవాడు. పదమూడేళ్ళ ప్రాయం వచ్చేసరికి అతనికి చదువుమీద రుచివున్నట్లు మేనమామకి తెలిసేటట్లు చేశాడు. కాగా అతడు ఎ తడబ్బయినా వ్యయపరచి అల్లునికి చదువు చెప్పించాలని నిశ్చయించుకున్నాడు.

మొదటలో బ్రూనికి ఆరుమైళ్ళ దూరానవున్న ఛారలి విల్లా పట్నం క్రిస్టియన్ బ్రదర్ స్కూలులో చేరాడు. అక్కడ బహుమానాలు పొందాడు చదువులో. తరువాత డబ్లిన్ నగరానికి సమీపాన్ని హోలిఘోష్టు పాధర్సువల్ల నడపబడే బ్లేక్ రాక్ విశ్వవిద్యాలయంలో చేరాడు అక్కడకూడా పరీక్షలో ప్రథముడుగా ఉత్తీర్ణుడై బహుమతీ కొడుతూ వుండేవాడు. ప్రయిజులేకాదు స్కాలర్‌షిప్‌లు కూడాను. అతడు ప్రాథమిక విద్య పరిపూర్తి చేసుకొని రాయల్ యూనివర్సిటీ ఆఫ్ ఐర్లాండులో చదువుకుంటూ బ్లాక్ రాక్ కాలేజీలో లెక్కలు చెప్పడానికి అసిస్టెంటుగా పనిచేసేవాడు. యూనివర్సిటీ పరీక్ష

లో ఉత్తీర్ణుడై బి.ఏ. డిగ్రీ పొందగానే హోలీఘోస్టు ఫాదర్సు ఈ మేధావంతుని రాల్ వెల్ అనే మరియొక కాలేజీలో లెక్కలకి, పదార్థవిజ్ఞానశాస్త్రానికి ఉపాధ్యాయునిగా నియమించారు. అక్కడ వుంటూ పబ్లిక్ పరీక్షలకి కొంతమందికి ప్రయివేటు చెపుతూవుండేవాడు. అందులో అతనిశక్తిని అందరూ కొనియాడారు. అక్కడనుంచి కారన్ ఫోర్టులోని ట్రైనింగు కాలేజీ లెక్కల అధ్యాపకుడుగా వెళ్ళాడు. అక్కడ అత డనుకున్న ఎం యే పరీక్షాప్రయత్నాలకి అవాంతరాలు కలిగాయి.

అతడు డబ్లిన్ విశ్వవిద్యాలయంలోవున్న సమయంలోనే గాలిక్ లీగువారు ఐరిష్ భాష పునరుద్ధరణానికి చేసే ప్రయత్నములు అతన్ని ఆకర్షించాయి. అప్పటికి అతనికి రాజకీయంలో అభిరుచిపుట్టలేదు. సెలవుల్లో యింటికి వెళ్ళినప్పుడు కూడా అతనిమామ ఆ విషయాలను గురించి ఎప్పుడు ముచ్చటించలేదు. సెలవుల్లో అతనిపని ఎంతసేపూ వేటాడటంతోటీ, ఐరిష్ భాషను అనర్గళంగా మాటాడే ముసలితాతలతో ముచ్చటించడంతోటీ సరిపోయేది. అతడుకూడా గాలియల్ లీగువారు ఏర్పాటు చేసిన క్లాసులకు పోయి ఐరిషుభాష నేర్చుకునేవాడు. ఆ భాషను నేర్పేవారిలో జాని ఫ్లానగాన్ కూతురు ఒకతె. ఆమెకు డీ వెలరాకు పరిచయం కలిగింది. ఆపరిచయం తుదకు ప్రణయంగా మారి 1910 లో పెండ్లి అయింది వారి ఇరువురికి.

కారన్ నగరంలోని విశ్వవిద్యాలయంలో మేథమేటిక్సు అధ్యాపకుని పదవి కాళీవచ్చింది. దానికి డీవెలరా ధరఖాస్తు పెట్టాడు కాని ఆపదవి విశ్వవిద్యాలయాధికారులలో ఒకని చుట్టానికి యిచ్చేశారు. దానితో డీవెలరా ఆశలకు అంతరాయం వచ్చింది. లేకుంటే ఐరిష్ చరిత్ర ఎట్లుండేదో?

నిరాశచేత అతడు డబ్లిన్ లో వుండిపోయాడు. 1914 నాటి ప్రపంచసంగ్రామప్రారంభ సమయానికి యూనివర్సిటీలోని విద్యార్థులకు తప్ప డీవెలరానుగురించి సామాన్యప్రజలు బొత్తిగా ఎరుగరు.

ఆతనిరూపం చాలా రమ్యంగా వుంటుంది. మనిషి పొడుగు సుమారు ఆరడుగులు మించివుంటాడు. తీక్ష్ణమైన చూపులు, ముందుకు పొడుచుకువచ్చే పొడుగుపాటి ముక్కు, ముక్కుద్దాలు. విపరీతమైన భావప్రకటన కనపడుతుంది అతని ముఖంలో.

అతడు ఎప్పుడు వదులునూలు బట్టలే కట్టేవాడు. చాలా ముతగ్గా వుండేవి. ఆముతకబట్టలతో బయటకివస్తే అందరినీ ఆకర్షించేవాడు. అతనిటోపీలోకూడా ప్రత్యేకత వుంది. దానిమడత నిక్కపొడుచుకువుండటంమూలాన్ని అది వైమానికుని టోపీలా వుండేది.

మాతృభాషాభిమానులు ఎక్కడ సభలుచేస్తే అక్కడికి డివెలరా దంపతులు వెళ్లుతూవుండేవారు. వారికి వచ్చినమట్టుకు ఐరిష్ భాషలోనే ప్రసంగించేవారు. ఐర్లాండ్ లో తయారుకాని వస్తువులువారెప్పుడు కొనేవారుకాదు. గాలియన్ లీగువారు సమావేశపరచే సాంఘిక వైజ్ఞానిక సమావేశములలో ఉత్సాహంతో పాల్గొనేవారు ఉభయులూనూ.

ఆదంపతులకు యిప్పుడు నలుగురు కొడుకులు యిద్దరు కూతుళ్లు వున్నారు.

1914 ప్రాంతంలో వాన్ రెండ్మండ్ ప్రోత్సాహంవల్ల, పట్టుదలవల్ల హోమ్‌రూలు బిల్లు ఒకటి పార్లమెంటు చర్చలనుండి బయటపడింది. డబ్లిన్ లో ఒక పార్లమెంటు వస్తుందని చాలా సంతసించారు. తమ దేశాన్ని తాము పరిపాలించుకోడానికి యిప్పటికైనా యీ అవకాశం కలిగించినందుకు చాలమంది సంతసించారు.

కాని సర్ ఎడ్వర్డు కార్సన్ అల్స్టరులో హోమ్‌రూలుకి వ్యతిరేకంగా ప్రచారం మొదలు పెట్టాడు. అతని ప్రతికూల ప్రచారం ప్రజలను ఆకర్షించింది.

కాగా డబ్లిన్ లో కూడా ఆ విషయముగురించి చర్చ కావించడానికి పాట్రిక్ పియర్సు ఆధిపత్యం

క్రింద ఒక సంఘం ఏర్పడింది. పాట్రిక్ మహాశయుడు 1914 నకు పూర్వమే ఐరిష్ భాషాభివృద్ధికై అన్ని విషయాలు మాతృభాషలో నేర్పేటట్టు సెంటు ఎండాన్ స్కూలు నొకదాన్ని స్థాపించాడు. ఆ పాఠశాలలోని విద్యార్థులు అతి బాల్యమునుండికూడా అనర్గళముగా మాతృభాషను మాటాడకలిగి ఉపన్యాసాలు యివ్వగలిగేట్టు చేయడమే దాని ఆశయము.

అట్టి పాట్రిక్ మహాశయుడు, మరికొంతమంది అతని స్నేహితులు కలసి ఐరిష్ రిపబ్లిక్ సోదరసంఘం అనే సంస్థనొకదానిని స్థాపించారు. వీరందరు కలసి సాయుధులైన ఐరిష్ వాలంటీరు దళమును తయారుచేయాలని సంకల్పించుకొన్నారు— ప్రభుత్వముయొక్క మోటతనమును ప్రతిఘటించడానికి.

1913 నవంబరులో డబ్లిన్‌లో మేక్ నెల్ అను మహనీయుడు ఒక పెద్దసభ కావించాడు. ఆసభలో అత్యుత్సాహముతో వాలంటీరులు సాయుధులై ఉత్సాహమును ప్రదర్శించారు. ఆమీటింగుకు హాజరైన విశ్వవిద్యాలయ విద్యార్థులందరు దేశమునకై తమ రక్తమును ధారపోస్తామని శపథం చేసారు ఆ మీటింగులో. దాంతో ఆ ఉత్సాహము దావానలంలాగ దేశమంతటా పాకిపోయింది. వేడి రక్తముగల ప్రతి యువకుడు దేశదాస్య విముక్తికై కంకణం కట్టుకొన్నాడు.

ఈ వాలంటీరులు కౌంటు ప్లుంకెట్టు తాలూకు పొలాల్లో డ్రిల్ చేసేవారు. అతని కుమారుడుకూడా ఆ వాలంటీరు దళంలో ముఖ్యుడుగా పనిచేస్తున్నాడు. అందులో డీవెలరా ఒకడు. ఆజాను బాహుత్వం. కటాక్షమాత్రమున ప్రపంచాన్ని ఏలగలిగే చూపులుఅతన్ని ఒక దళనాయకునిగా చేశాయి.

ఆసమయంలో దేశమంతటా అల్లరులు, తిరుగుబాటులు జరుగుతూవున్నాయి డివెలరా ఐరిష్ వాలంటీరు దళాధిపతిగా నియమింపబడ్డాడు. అప్పటికి యింకా అతడు ఐరిష్ రిపబ్లిక్ సోదర సంఘంలో చేరలేదు. వాలంటీరులను సృష్టించి అభివృద్ధిలోకి తీసుకువచ్చింది యీ సంఘమే. జాన్ రెడ్‌మండ్సు ధోరణివల్ల ప్రజలలో మరింత ఉద్రేకం బయలుదేరింది.

ఐరిష్ రిపబ్లిక్ సోదర సంఘం వారు 1916 యీస్టరు సెలవుల్లో విప్లవం లేవతీయాలని నిశ్చయించుకున్నారు. డివెలరా దానికి ఎంతమాత్రం సుముఖుడు కాదు. ఐనా మెజారిటీ నిర్ణయించినట్టు చేయడం విధి అని మారుమాటాడక కార్యరంగమున దుమికాడు అందరితోపాటు కాని ఆతిరుగుబాటులో విజయము అతన్నే వరించిందని చెప్పాలి.

(వెలువడనున్న నా 'ప్రపంచవీరుల' నుండి)

ముద్దియల విద్దెలు

పరమేశ్వరుడు సమస్త వేదాంతరహస్యములను పార్వతికి చెప్పినట్లు పురాణములు. అట్లే శ్రీమన్నారాయణమూర్తి భూదేవికి చెప్పినట్లు వైష్ణవాగమములు. దీనిచే స్త్రీలకు బ్రహ్మవిద్యాధికారము కూడ గలదనుట స్పష్టము.

... ...

చతుష్షష్టికళాస్వరూపిణియగు సరస్వతి స్త్రీగదా! 'యబ్రహ్మాచ్యుత శంకర ప్రభృతి భిర్దేవైస్సదా పూజితా' అని శాస్త్రము.

... ...

బృహదారణ్యకోపనిషత్తునందు యాజ్ఞవల్క్యుడు తనభార్య మైత్రేయికిని, సాంఖ్యశాస్త్రమునందు కపిలాచార్యుడు తన తల్లి దేవహూతికిని బ్రహ్మతత్వమును బోధించినట్లుకలదు.

... ...

మతంగమహర్షి శబరిని జ్ఞానవతిగా నొనర్చెనని రామాయణము చెప్పుచున్నది.

... ...

చూడాలయను మహాయోగిని తన భర్తయగు శిఖధ్వజమహారాజునకు బ్రహ్మతత్త్వోపదేశము చేసెనని జ్ఞానవాసిష్టము.

... ...

సాక్షాద్భగవత్స్వరూపుడగు రామకృష్ణపరమహంసయొక్క గురువు ఒక మహాయోగిని.

... ...

వాసంతి, ఆత్రేయి మొదలగు యువతులు మునీశ్వరుల ఆశ్రమములలో వేదాంతాది విద్యల నేర్చుకొన్నట్లు భవభూతి ఉత్తరరామచరిత్రలో గలదు.

మణిమాల

ఆకుకూరల ప్రాశస్త్యము

ఆధునిక శాస్త్రముల ననుసరించి పరిశోధనలు చేయగా కూరలలో ఆకుకూరలు చాల శ్రేష్ఠములని తెలియుచున్నది. మన ఆయుర్వేదగ్రంథాలలో కూడ ఆకుకూరలు ఉత్తమగుణముల కలిగియున్నటుల వర్ణింపబడినవి. ఈ ఆకులలో గల పసరుపదార్థము (క్లోరోఫిల్) సూర్యరశ్మిని, శక్తిని గ్రహించును. ఎక్కువ మందముగల బచ్చలి, పాయల మొదలగు ఆకులలో రక్తములోని ఎఱ్ఱకణములను వృద్ధిచేయు గుణము కలదని పరిశోధకులు కనుగొనియున్నారు. మఱియు, పృథ్వితత్త్వమునుండి వివిధములయిన లవణపదార్థములను గ్రహించి ఇతర జీవకోటికి వానిని ఆహారపదార్థరూపమున ప్రసాదించు నేర్పాటు శాకములద్వారా సృష్టికర్త చేసియున్నాడు. ఇది సృష్టివిధానము. దీనికి భిన్నముగ మనము ఔషధరూపమున శరీరమునకు భిన్నమయినట్టియు, శరీరములో జీర్ణమై శరీరనిర్మాణమునకు ఉపయోగపడ జాలనట్టియు ఖనిజలవణములను నిర్జీవమైన స్థితిలో పుచ్చుకొనుచున్నాము. ఇది ప్రకృతివిరుద్ధము, ఆరోగ్యభంగకరము. కావున వివిధము లయిన ఆకు, కాయ, పండ్ల పదార్థములను, వానితత్త్వములను గ్రహించి పుచ్చుకొనుట మూలమున శరీరవ్యాధులను నిర్మూలము చేసికొనుటయు, ఆరోగ్యమును కాపాడుకొనుటయు ఉత్తమ విధానము.

—ధర్మసాధని.

* * *

జిల్లేడు

ఇది రెండువిధములు —1 తెల్లజిల్లేడు, 2 యెఱ్ఱజిల్లేడు. 1 తెల్లజిల్లేడు:-- ఇది అలర్కః, గణరూప మందారః శ్వేతపుష్పః ఇత్యాది నామములచె సంస్కృతమున పిలువబడును. ఇది చేదుగను, కారముగను వుండును. ఉష్ణవీర్యముగలది. వాతవ్యాధులయందు దమోఘముగ బనిచేయును. అగ్నిదీపనము చేసి శీఘ్రముగ శరీరమున ప్రసరించు గుణము గలదు. చర్మవ్యాధులయందును, విషమజ్వరములయందును చక్కగ బనిచేయును. యాకృత్ప్లీహములందు దీని త్వక్చూర్ణము నుపయోగించిన అర్కముయొక్క క్షారము నుపయోగించిన చాల గుణకారిగ నుండును. గుల్మములందు అర్కముయొక్క క్షారము నుపయోగించిన బాగుగ పనిచేయును. సుఖవ్యాధులగు కొరుకు, సవాయి మొదలగు విషజన్యములగు రోగములయందు దీని యొక్క చూర్ణమును పూటకు 5 గురిగింజలయెత్తు తేనెలో కలిపి సేవించిన మిగుల బాగుగ పనిచేయును. దీని పువ్వులు గుణముగలవి. అగ్నిదీపనముచేయును. కాస యందును, శ్వాసయందును వీటి పొగపీల్చిన శీఘ్రముగ గుణమిచ్చును. దీని పాలు లవణరసవిశిష్టములు తిక్తరసముతో గూడియుండును. బాగుగ విరేచనము చేయును. ఈపాలను ఉన్మాదాది మనోదోషములందు నస్యముగ నుపయోగించిన మంచిగుణము నిచ్చును. దీని వేరుపట్ట:—ఇది తమక శ్వాస మొదలగు వాటియందు ఉత్క్లేశముచే కొట్టుకొనుచుండు రోగికి మర్దించి తేనెతో కలిపియిచ్చిన కఫమును సడలించి శీఘ్రముగ గుణము నొసంగును. స్వేదమును పుట్టించును. అతిసారము, ప్రవాహిక మొదలగు వ్యాధులందు దీచూర్ణము తేనెతో గాని, నేతితో కాని కలిపియిచ్చిన తక్షణముకట్టును. ఈ చూర్ణము నే వమన ద్రవ్యముగ గూడ వాడవచ్చును. ప్రమాణము:—అతిసారమునందు 1 లేక 2 గురిగింజలయెత్తు. వమనార్థము 10 గురిగింజల యెత్తు మొదలు 25 గింజలవరకు వాడవచ్చును. అంతమునైన కూడను. ఇది క్రిములను నశింపచేయును. దీని ఆకుల యొక్క రసము చిన్నబిడ్డల చెవ్వుల యందు నస్యముచేయించిన చక్కని గుణమునిచ్చును. ఎఱ్ఱజిల్లేడు తెల్లజిల్లేడువలెనే గుణములయిందు సమానమైనప్పటికని దానివలె అంత తీక్ష్ణ గుణము గలది కాదు. కాన తెల్లజిల్లేడు వాడుటయే శ్రేష్ఠము.

—ఎ. కొండయ్య బిషక్.

* * *

జ్వాలాతోరణోత్సవము

సముద్రమథనకాలమున హాలాహలముద్భవించుటచే ఈశ్వరుడు దానిని మ్రింగి లోకరక్షణ గావించెను. ఆతరుణమున తనభర్తకు ప్రాణోపద్రవము గలుగకుండుటకై పార్వతీదేవి తన యిష్టదైవమును ప్రార్థింపుచూ, భర్తయొక్క కంఠమును పట్టుకొనెను. ఆవిషము కంఠమునందే నిలిచినందున పరమేశ్వరుని నీలకంఠుడనియు, గరళకంఠుడనియు బిలుచుటకు కారణమయ్యెను. అట్టితరి పార్వ

తీదేవి తనభర్త కేకీడను సంభవింపనిచో కుటుంబసహితముగా చిమ్మిలతోరణము క్రింద ముమ్మారు దూరుదునని ప్రమాణముగూడ గావించినదట.

అప్పటినుండియు జ్వాలాతోరణోత్సవము గావింపబడుచున్నది. ఈ ఉత్సవము యెండుగడ్డిచే త్రాడువలె అలయమునెదుట వ్రేలాడగట్టి, ఈశ్వరుని కుటుంబసహితముగా యలంకరించిన పల్లకీతో ఈ తోరణము వెలిగించిన పిమ్మట దానిక్రిందుగా ముమ్మారు త్రిప్పుచున్నారు.

భక్తులందరు ఆగడ్డిని సంపాదించుకొనుటకై పెనగులాడి సంగ్రహించుకొని తమపశువులకు వేయుదురు. కొందరు ఈ గడ్డిని తమ గడ్డివాములో దాచెదరు. ఆగడ్డిని తిన్న పశువులు, క్షేమకరములుగా నుండుననియు, క్షీరములను సమృద్ధిగా నొసంగగలవనియు పురాణప్రసిద్ధమగుటచే నేటికిని, యీఆచారము సాంప్రదాయముగా వచ్చుచున్నది

కార్తీక పూర్ణిమయందీయుత్సవము గావించెదరు. ఈదినము కుమారస్వామి జన్మించినరోజు. అందువలన శివాలయములందు మహోన్యాసపూర్వకముగా రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, బిల్వపత్రిపూజలు తరుచుగా జరుగుచుండును. దీపోత్సవములుగూడ జరుగును. దేవాలయమంతయు, దీపములతో శృంగారింపుదురు.

చాతుర్వర్ణములవారును యీ కార్తీకపూర్ణిమరోజున జ్వాలాతోరణోత్సవము దిలకించుటకై ఆలయముకరుదెంచి భజనల, పాటల, స్తోత్రములతో ఆనందసాగరమున మునుగుదురు.

కృత్తికానక్షత్రముతో గూడిన పూర్ణిమ యగుటవలన నీ కార్తీకమాసము యేర్పడినది. ఈ మాసమునందు నిత్యవ్రతములు గలవు. ఆచరింప శక్తిలేనివారు పూర్ణిమవ్రతమైనను అవలంబింపవలయును. ఈ మాసమునందు సోమవారములు చాలా ముఖ్యమైనందున భక్తులు శివాలయములకరుదెంచి రుద్రాభిషేకములు మున్నగునవి జేయించుకొనవలెను.

ఇంకను విష్ణుపూజలుగూడ గావించుటకీ మాసము శ్రేష్ఠమైనది. క్షీరాబ్ది ద్వాదశి మున్నగు పుణ్యవ్రతములు యీ మాసముననే గావింపవలెను. శ్రీ కేదారేశ్వర వ్రతములు యీ మాసమునందు నిత్యము గావింపవచ్చును. అశక్తులగువారు సోమవారములయందైనను ఆరాధించవలెను. శైవులకీ కార్తీకమాసమత్యంత పవిత్రవంతమైనది. వన సమారాధనలు మున్నగునవి జరుగును.

—చావలి సుబ్బయ్య.

* * *

నవ్వు చికిత్సా సాధనము

మనస్సులో ఉల్లాసమున్నగాని ముఖములో నవ్వు కనిపింపదు. కాని నవ్వువలన మనస్సులో ఉల్లాసము పుట్టించవచ్చునని గూడ శాస్త్రజ్ఞులు కనిపెట్టినారు. అందుచే వ్యాధిగ్రస్తుల నొకచో జేర్చి వారిని నవ్వించుటకై ప్రయత్నములు చేయుదురు. ఈచికిత్సా విధానము చిత్రముగా నుండును.

రోగుల నందరిని ఒక విశాలమైన హాలులో చేర్చెదరు. దీపము నార్పి వేయుదురు. అనంతరము డాక్టరు 'నేను చెప్పు సంగతులను జాగ్రత్తగా వినుడు. నేను పలికిన వాక్యములను నా వెంట తిరుగ ఉచ్చరింపుడు' అని వారితో నుడువును. తరువాత 'నేను శాంతముగ నున్నాను. నేను బలిష్ఠుడనై యున్నాను. నేను ఆరోగ్యముగ నున్నాను' అని తనతోబాటు పలుకుమని డాక్టరు వారితో చెప్పును. ఈ విచిత్రమంత్రమును హాలులోనున్న అరువది డెబ్బదిమందియు నేకగ్రీవముగా నుచ్చరింతురు. తరువాత ఇక 'మీరు నవ్వుడు' అని హఠాత్తుగా డాక్టరు ఉత్తర్వు నొసంగును. ఇదే సమయములో గ్రామఫోను గూడ ధ్వనిచేయ మొదలుపెట్టును. ఆ గ్రామఫోను వినిపించే విషయ మేమిటి? అది యొక విచిత్ర ప్రసంగము గాదు, మనోహరమయిన పాట గాదు. వట్టి నవ్వు. కడుపుబ్బనట్లు నవ్వు. ఆగిఆగి మరల మరల నవ్వు. ఒకటేనవ్వు. నవ్వు సాంక్రామిక వ్యాధివంటిది గదా! ఎవ్వరో ఒకరు నవ్వుటకు ప్రారంభింతురు. అక్కడ నుండి అందరు నవ్వసాగుదురు. కొంచెముసేపటిలో హాలు నవ్వులతో ప్రతిధ్వనింప మొదలుపెట్టును. ఒకటిరెండు సెకండులు ఆగి మరల నవ్వు ప్రారంభమగును. కడుపులు బ్రద్దలగునట్లు నవ్వి, నవ్వి 'దయచేసి ఆపుదురు' అని బ్రతిమాలు నంతవరకు గ్రామఫోను మ్రోగుచునే యుండును. ఇదియే నవ్వుచికిత్స. ఈ విధముగా నవ్వు సమయములో రోగులు తమ జాడ్యము నెల్లను మరచిపోవుదురు.

—ధర్మసాధని.

* * *

ఉప్పు ఉపయోగము

1. పట్టు బట్టను ఉప్పువేసిన నీటిలో

కొంతసేపు ఉంచి ఆమీద అరవేసి ఇస్త్రీ చేసిన గట్టిగా నగును.

2. నీళ్ళలో పిండిన రంగుపోవునను భయముగల బట్టలను ఉప్పు వేసిన వేడి నీటిలో నుంచి నీళ్లు చల్లపడిన పిదప శుభ్రపరచిన రంగు పోదు.

3. నిమ్మరసములో ఉప్పువేసి త్రుప్పు పట్టిన వానిని తోమిన త్రుప్పుపోవును.

4. చీని బానసులపై ఊరుగాయ మరకలు పట్టిన ఉప్పునీటిలో కడుగవలెను.

5. నిప్పు వలన నెచ్చటనైన కాలినను, తేలు మొదలగు విషజంతువులు కుట్టినను ఉప్పును కొద్దిగా తడిపి పట్టి వేసిన విషనివారణయగును.

6. గుడ్డలపై సిరాపడిన ఆచోటు ఉప్పు నీటిలో కొంతసేపు ఉంచి శుభ్రపరచిన మరక లుండవు.

7. చల్లని నీళ్ళలో ఉప్పువేసి త్రాగిన డొక్కనొప్పి, కడుపునొప్పి తగ్గును. అన్నము జీర్ణమగును.

8. బొగ్గుపొడిలో ఉప్పుకలిపి పండ్లు తోముకొనిన పండ్లు మల్లె పువ్వులవలె తెల్లగా నగును. నోటి దుర్వాసన పోవును.

9. సైంధలవణము చింతపండులో గాని, కొంరిపొడిలో గాని కలిపి తినిన పిత్తవికారములను మూరపరచును.

10. మోమ్ బత్తిని తెల్లగా చేయవలె నన్న పసికడుగులో ఉప్పు కలిపి అందు కొంతసేపుంచి గంధకపు తేజాబుతో కడుగవలెను.

11. ఉప్పు ఆహారమును రుచికరముగా చేయును.

12. ఉప్పువల్ల మంచి రక్తము తయారగును.

13. వేడినీటిలో ఉప్పు వేసి త్రాగిన ఒకటి రెండుతూర్లు పాచనమగును.

14. పసుపులో ఉప్పు పెరుగు కలిపి తోళ్ళకు పట్టించిన దుర్వాసన రాకమెత్తపడును.

15. మృతకళేబరములు కుళ్ళకుండుటకై తురకలు గోరీలలో ఉప్పు వేయుదురు.

16. నాలుక పెరులు వచ్చిన ఉప్పుల నాలుకపై వ్రాసిన విరిగి తగ్గును.

17. వేడి ఉప్పు కాచి—కట్టిన—కీళ్ళనొప్పులు, వాతనొప్పులు తగ్గును.

—వొల్లేటి నృసింహశర్మ.

* * *

అనుభవ జ్ఞానము

పరిశుద్ధమైన వెన్న యొకమూకుడిలో నుంచి, మండుచున్న పొయ్యిపై పెట్టిన నెంతసేపది ధ్వనిచేయును? దానిలో నున్న నీరంతయు నింకిపోవునంతటి వేడి తగులువఱకే గదా? అపరిశుద్ధముగు వెన్న కు దగినంత వేడి తగులనుండునంతదనుక, అది బుంగలు బుంగలుగా పొంగుటయు, పైకి బాగుగా వినిపించునట్లు కళకళ అని ధ్వనిచేయుటయు నుండును. వెన్న సరియయినంత యుష్ణముతగిలి కాగిన, మఱియేవిధమగు ధ్వనియును జేయదు. ఎవనికి నిజమగు జ్ఞానముగలిగెనో, అనగా బ్రహ్మము నెవ్వడు ప్రత్యక్షముగా జూచునో, వాడా కాగిన వెన్నవంటివాడు. ఊరక వాగడు.

మఱుగని వెన్నవంటివాడు జ్ఞానము నాసించువాడు. అగ్నిపైబెట్టి యావెన్న యందున్న నీటిని బోవునట్లు జేయవలెను. ఆ నీటివంటిదే యహంకారము.

ఒక మనుష్యుండి యది విడిచిపోవునట్లు సేయునపుడు మిక్కిలి గడబిడ సేయును. ఈ యహంకారము పోయిన యుత్తరక్షణమందే పక్వమయిపోవును. ధ్వని లేదు, గడబిడ లేదు.

అప్పుడే మలిన పదార్థమంతయు మూకుటి యడుగున జేరుకొనును. సంసారము, కాంతాకనకములు వానికిం జేరియున్న పెరుగుటే యుంమలినపదార్థములు.

వసించియు సిద్ధపురుషుడు నిండుకుండ వంటివాడు. కుండ నింపుచున్నంతసేపును అది బుడబుడ, భాక్భాక్ అని ధ్వని సేయును. నిండినంతనే ధ్వని మఱిసేయదు. ధ్వనియే వాదము లేక విచారము. ఇదియే నాజనసీమతల్లి యిష్టముచొప్పున నిశ్చయజ్ఞానమునకు దీసికొని పోవును. కుండ ఇంకను నిండలేదని ఆధ్వనిమనకు దెలియజేయును. అట్లే విచారముగూడ గమ్యస్థానము జేరలేదని ధ్రువపఱుచు చున్నది.

తేనెటీగ పూవుమీదికి బోయినిలిచి పూదేనె, దాక మొదలిడకున్నంతసేపును ఝుంకారము చేయును. తేనె రుచిమూచినంతలో ఝుంకారమంతయు బరిసమాప్తి నొందును.

(స్వతంత్ర)

—శ్రీరామకృష్ణవచనామృతము.

రష్యన్ సామెతలు

నీవు ధైర్యవంతుడికోసం అన్వేషిస్తూ వున్నట్లయితే ఆ అన్వేషణ జెయిల్లో సాగించు.

* * *

ఆపదతో కూడిన అప్పచ్చికంటె పచ్చినీళ్ళతో తినవలసిన రొట్టెమంచిది.

* * *

చేతిలో డబ్బులేనప్పుడు రొట్టె చాలా ప్రియంగా వుంటుంది.

* * *

సీమరేకు చెట్టుకు ప్రతిదానికీ పురుగులు వుంటాయి.

* * *

మేకను ముందుగాను పరికించి; గుర్రాన్ని వెనకాలగా చూడు; చెడ్డ మనిషిని అన్ని వైపులనుంచి గమనించు.

* * *

ఎలుగుబంటి ఆడుతుంది. డబ్బు మాత్రం ముష్టివాడు మూటగట్టుకుంటాడు.

* * *

అపవాదు బొగ్గువంటిది. కాల్చక పోయినా మసిని కలిగిస్తుంది.

* * *

వంటలవాడు ఎప్పుడుకాని అన్నం లేక చనిపోడు

* * *

ఎక్కడ రొట్టెముక్కలు వుంటాయో అక్కడ ఎలకలున్నూ వుంటాయి.

* * *

రోజు ఎట్లావుందో సాయంకాలమే చెబుతుంది.

* * *

మంచి విషయాలే నేర్చుకో. చెడ్డవి వాటంతటఅవే పట్టుపడతాయి.

* * *

పట్టెడు కావడంకంటె సమ్మెట కావడం మంచిది.

* * *

ఇతరులు తాగినదానికి ఇతనికి తల నొప్పి రాదు.

* * *

కిటికీలోనుంచి మనం చూడగలిగిన దానికంటె బయట ఎక్కువ వెలుగు వుంది.

* * *

ప్రతీమెరుపూ దెబ్బ కొట్టదు. కొట్టినా అది మనకే తగులుతుందని చెప్పలేము.

—*Andrew Guershoon.*

పిల్లుల సామెతలు

ఇంట్లో పిల్లి - బయట పులి.

* * *

ఎలుక చావుకు పిల్లి మూర్ఛపోవునా?

* * *

ఎలుక ఎంత ఏడ్చినా పిల్లి తినపట్టు వదలదు.

* * *

తాగలేనిపిల్లి బోర్లదన్నుకొందట.

* * *

పిల్లికి ఎలుక సాక్ష్యము.

* * *

నాయింటికి నేనే పెద్దను, పిల్లికి పెట్టరా పంగనామము.

* * *

పిల్లి కండ్లుమూసుకొని పాలుతాగుతూ ఎవరూ చూడడం లేదనుకుంటుందట.

* * *

పిల్లికి చెలగాటము - ఎలుకకు ప్రాణ సంకటము.

* * *

ముసురుమీది పిల్లివలె.

* * *

పిట్టాపిట్టా పోరు పిల్లి తీర్చిందట.

* * *

రెండు పిల్లులతగవు కోతి తీర్చినట్లు.

* * *

అగడ్తలోపడిన పిల్లికి అదే వైకుంఠం.

* * *

పిల్లిలాగ నడుస్తున్నావురా-

—పీటూరి భాను మూర్తి.

ఆకుకూరలు

అవిసె - ఉస్తి - కరివేప - కామంచి - కాబేజీ - కొత్తిమిరి - కోలపాల - గుంటగలగర - గోగు - చక్రవర్తి - చామ - చింత - చిల్ల - చిలుకకూర - చుక్క - తమలపాకు - తెప్పి - తోటకూర - నాగ్లి - నోస - నీరుల్లి - పుదీనా - పొన్నగంటి - బచ్చలి - బలుసు - బొద్ది - మునగ - మెంతి - వేప - సరస్వతి - సీకాయ అనే ముప్ఫయి ఒక్కరకాల ఆకుకూరల వివరాలు గలవు ఆకుకూరల ప్రాశస్త్యాన్ని వివరించే చక్కని పీఠికకూడా వున్నది.

*

పత్రికల ప్రశంసలు

ఆకులను కూరలుగా వండుకొనియో, పచ్చివిగానే భుజించియో ఆరోగ్య భాగ్యమునకై ఏయే లాభములను పొందవచ్చునో తెలుపబడినది. —గోలకొండ.

ఇందులోవున్న విషయాలు అందరూ తెలుసుకోదగినవనేది నిర్వివాదాంశం.

—ఆంధ్ర వారపత్రిక

చదువనేర్చిన ప్రతిస్త్రీ తప్పక చదువ తగ్గ గ్రంథం. —జ్యోతి.

*

ప్రతికోసం

రెండు అణాలు

పోస్టుబిళ్ళలు పంపేది.

ఆంధ్రభూమి బుక్కుడిపో

వేపేరి మదరాసు.

చూలింతల సూడిదలు

పిల్లలు బలవంతులు కావడానికి
చూలింతకు
క్రూర మృగాల మాంసం—
పళ్లముక్కలమీద మగవానిరక్తం—
మున్నగునవి పెడతారు.

చూలాలు ఏవిధమైన ఆహారం తింటే ఆ లక్షణాలు పిల్లలకు సంక్రమిస్తాయని ప్రజావిశ్వాసం. కాగా గర్భవతిగానున్న కాలంలో స్త్రీ ఆహారమును గురించి అతి జాగ్రత్తవహిస్తారు. కాని తృప్తిగా పెట్టటం అలవాటువుంది అన్ని దేశాలలోను.

భారతదేశం దరిద్రదేశం. కనడానికి శక్తిలేక కాలంచేసిన కాంతలు ఎందరో వున్నారు మన దేశంలో. దీనికంతకూ కారణం గర్భవతులకు తగిన పోషణ లేకపోవడంచేతనే.

కాని లాంఛనంగా- పేరు పెళ్ళివారిది భోజనంయింటివారిది-అన్న సామెతగా ఆమెపేరు చెప్పి సూడిద తెచ్చి వూరంతా చప్పరిస్తారు. తీరాచూస్తే ఆమెకు మరునాటికి వాలాయత తీర్చుకోడానికి ఒక్క లడ్డుకూడా వుండదు.

గర్భవతి కాంక్ష తీర్చకపోతే ఆమెకు పుట్టబోయే పిల్ల గర్భంలో వృద్ధిపొందదని మనవారి నమ్మకం. ఈనమ్మకం త్రోసిపారవేయ తగ్గది కాదు. గర్భవతి కోరికతీర్చడానికి ఏమైనా చేసేవారు మనవారు.

గర్భవతి భావములమీదను, తినే తిండిమీదను ఆధారపడి వుంటుంది గర్భస్థమైన పిండము యొక్క భావి.

సుభద్రగర్భస్థమైన అభిమన్యుని చరిత్రవల్ల, ప్రహ్లాదుని చరిత్రవల్ల ఈ విషయాలు విశదమౌతూనే వున్నాయి.

గర్భవతిగానున్న ద్రౌపదికోరిక తీర్చుటకు భీముడు అష్టకష్టాలు పడి సౌగంధిక పుష్పాన్ని తెచ్చి యిచ్చిన గాథ అందరూ ఎరిగినదే.

సీత కడుపుతోవుండి కోరినందుకే కదా ఆమెను వనవాసానికి పంపడానికి సాకు దొరికింది రామునికి. ఆమె వనంలో వాల్మీకివల్ల పురాణాలు వినడంచేతనే కుశలవులు బాల్యంలోనే రామాయణం అంతా క్షుణ్ణంగా వప్పగించ కలిగేరు.

ఇట్లాంటి నమ్మకాలు మనకే కాదు ప్రపంచమంతటా వున్నాయి.

ఉత్తర అమెరికాలోని యిండియనులుపిల్లలు పుష్టిగా పుట్టాలన్న ఆసక్తితో గర్భిణీస్త్రీలకు మస్తుగా మాంసాహారం పెడతారు.

తమ బిడ్డలు పౌరుషవంతులు కావాలని హాటెన్‌టాట్ జాతి స్త్రీలు గర్భవతులుగానున్న కాలంలో సింహము, పులి మొదలగు జంతువుల రక్తము త్రాగి, వాటి మాంసం తింటూరు.

తమ పిల్లల పాలబుగ్గలు గులాబీరంగుగా వుండాలని టర్కీజాతి స్త్రీలు గర్భవతులుగా వున్నపుడు లెక్కలేనన్ని ఆపిల్‌పండ్లు తింటారు.

దక్షిణ హంగేరీలో బిడ్డ బలవంతుడు కావాలన్న ఆశతో మధురమైన పండ్ల ముక్కలమీద బలయుతుడైన మగవాని రక్తం చల్లి గర్భవతికి తినిపిస్తారు.

గర్భవతి ఏవస్తువేనా కోరితే ఆవస్తువు తెచ్చేవరకూ నిద్రపోరు కొన్నిజాతులలో.

పెన్‌సిల్‌వేనియాలో గర్భవతి కోరే తినుబండారం తీసుకురావడానికి భర్త ఎంతదూరమైనా సరే పోతాడు. ఆవస్తువు దొరక్కపోతే అతడు తిరిగి రానేరాడు.

గర్భవతి కోరిన ఆహారం ఆమెకు సరఫరా చేయకపోతే గర్భంలోని చిన్న పిండం వృద్ధిపొందదనే నమ్మికము ఎంత కష్టమైనా సరే పడి అతో కోరిన ఆహారం తీసుకువచ్చి పెడతారు న్యూజిలాండు వాస్తవ్యులు.

గర్భవతియైన భార్యకోరిన ఆహారవస్తువుకొరకు తన ప్రాణమునైనా పణంపెడతాడు ఫిలిప్‌దీవులలోని టిన్‌గాయన్‌సు జాతి భర్త.

గర్భవతి కావాలన్న వస్తువులు ఆమెకు సంపాదించి పెట్టలేకపోతే పుట్టే పిల్లవంటిమీద మచ్చలు వుంటాయని హౌసా జాతీయుల నమ్మకం. అవే పుట్టుమచ్చలు.



సారధి 'పత్ని' లో గొల్లపిల్ల అయ్యాయ్ భూమికను ధరించిన కమల

ఇటలీ దేశంలో కుండా పిల్లల పుట్టుమచ్చలు గర్భవతికి ఫలించని కోరికలనే అభిప్రాయపడతారు. పుట్టుమచ్చలకు ఆ భాషలో 'వోగ్లి' అని పేరు. అంటే 'కోరికలు' అని అర్థం.

మనదేశంలో గర్భవతి కోరికలు తీర్చకపోతే సంతానం బలహీనంగా వుంటుందని, తల్లికి ఆ కాలంలో ఏవస్తువుపై మమకారం తీరలేదో దానినే ఆపిల్ల జీవితకాలంలో అప్యాయంగా చూస్తుందని అంటారు.

బోర్నియోలో ఒలాన్ మజాన్ జాతీయులు గర్భవతి కోరేవస్తువులో ఏదో శక్తివుందనీ, ఆశక్తి మళ్ళీ జన్మ తాల్చడానికి ఎదురు చూస్తూ ఆమెచే ఆ వస్తువును తినిపించడానికి ప్రేరేపిస్తుందని నమ్ముతారు.

జయమో, చావో

పైనాలోనూ, స్పెయిన్‌లోనూగల పలు యుద్ధకథలలో పెక్కు సేనానులు తమ దండయాత్రలలో శత్రుదేశం చేరిన తరవాత తమ నావల్ని తగలబెట్టి వేస్తూ వచ్చిన వృత్తాంతాలు వుంటాయి.

ఇట్లా తగలబెట్టివేయడంవల్ల ఎత్తి వచ్చిన సైనికులకు తాము శత్రుంజయులు కావడమో, లేకపోతే సమరరంగంలో చనిపోవడమో తప్పితే ఇక వేరేగతి లేదనేభావం స్థిరపడుతుంది. అందుచేత వారు మరింత దీక్షతో యుద్ధంచేస్తారు.

ప్రపంచేతిహాసంలో ఇట్టి గాథలు పలు సేనానుల గాథలలో వింటాము.

* * *

సిసీలియన్ నియంత ఎగాథోకిల్సు సముద్రానికి అవతలవున్న కార్థేజిమీద ఎత్తి వెళ్ళినప్పుడు గమ్యస్థానం చేరడంతోనే ఎక్కివచ్చిన నావల నన్నిటినీ తగలబెట్టేశాడు. అప్పుడు ఇక అతని సైనికులకు జయించడమో, చావడమో తప్ప మూడోదారి కనిపించలేదు.

* * *

జూలియస్ సీజరు బ్రిటన్ మీద దండెత్తివచ్చినప్పుడుకూడా జయమో, చావో తేల్చుకోడానికి ఇదే పద్ధతి అవలంబించాడు.

* * *

అపాస్టేట్ అనే మారుపేరుగల రోమక చక్రవర్తి ఫ్లోవియస్ క్లాడియస్ జూలియానస్ పారశీక దేశస్థుల్ని శిక్షించడానికి దీక్షవహించి వారిమీద ఎత్తి వెళ్లాడు. టైగ్రిస్‌నదిని దాటి పారశీక ప్రదేశంలో తన సైనికులు దిగడంతోనే ఆ చక్రవర్తి తనపడవల నన్నిటినీ తగలబెట్టించాడు. అవిగాక ఇక తిరోగమన దృష్టిలేక అతని సైనికులు బాగా యుద్ధం చేశారు.

* * *

అమెరికాఖండంలోని మెక్సికో దేశంమీదకు కార్టెజ్ చాలా చిన్న సేనతో ఎత్తివెళ్లాడు. ఎత్తి వెళ్ళడంతోనే తమ ప్రయాణపు నావల నన్నిటిని– ఒక చిన్ననావతప్ప– తగలబెట్టివేశాడు. పారిపోయే సాధనాలు వున్నాయి అనే ఆశవుండివుంటే ఆచిన్న సేన మెక్సికో దేశాన్ని జయింపగలిగేదికాదు.

అద్దాలనుగురించి ఆంగ్లేయుల పిచ్చినమ్మకాలు

భారతీయులకు అద్దాలు చిరపరిచితాలు. అత్యంత ప్రాచీనకాలంనుంచీ అద్దాలను వారు విరివిగా వుపయోగిస్తూ వున్నారు.

నేడు నాగరిక శిఖరమంటియున్నామని చెప్పుకునే ఇంగ్లీషువారు పదహారో శతాబ్దివరకు అద్దాలను విరివిగా ఎరగరు. ప్రభువులు, ధనవంతులు మాత్రం వానిని ఉపయోగించేవారు.

పదహారోశతాబ్దిలో అద్దాలు విరివిగా ఇంగ్లాండుకు వెన్నిస్ వర్తకుల ద్వారా వచ్చాయి. ఆనాడు వెన్నిస్‌లో అద్దాలు తయారుచేసే కంపెనీలు విస్తరించి వుండేవి.

పదిహేడో శతాబ్దిలో ఇంగ్లండులో అద్దాలు తయారుచేసే కంపెనీలు ఏర్పడ్డాయి. అట్టి కంపెనీలలో రాబర్టుసాన్సెల్, డ్యూక్ అఫ్ బకింగుహ్యాములు స్థాపించినవి మొదటివి.

1670 కి దరిమిలాను ఇంగ్లండులో అద్దాలు విరివిగా వాడబడేవి.

ఐనా ఆంగ్లకవులు అద్దాలని గురించి వ్రాసి వ్రాతలు చూస్తే వాటినిగురించి ఆంగ్లేయులకు చాలా పిచ్చినమ్మకాలు వుండేవని తోస్తుంది.

చూస్తూ, చూస్తూ అద్దాన్ని పగలగొట్టుకుంటే ఏడేళ్లు గురదృష్టం పట్టి పీడిస్తుందని ఆంగ్లేయులలో కొందరి నమ్మిక.

ఇట్టి నమ్మికలు జపాన్‌లో కూడా వున్నాయి.

ఆంగ్లేయుల విక్రమార్కుడనదగిన ఆర్థరురాజువద్దవుండిన సాహసికవీరులలో నొకడైన మెర్లిన్ రెయిన్సిరాజుకు ఒక గారడీ అద్దాన్ని ఇచ్చాడు.

ఛాసర్ కవి పాత్రలలో ఒకడు అద్దం రాగల ఆపదని సూచించే కథను చెబుతాడు.

ఆలివర్ గోల్డుస్మిత్ అద్దాలు మనుషులు ముఖాలనే కాకుండా వారి మనోగత భావాల్ని కూడా చూపెడతాయని భావించాడు.

ఎలిజబత్తు రాణి కాలంలో వుండిన సర్ జాన్ డేవిస్ అనేవాడు వల్కన్ జాతి అద్దాన్ని వర్ణిస్తూ అది భూత, వర్తమాన, భవిష్యత్ కాలపు సంగతుల్ని తెలపగలదన్నాడు.

అండమాన్ దీవుల భోగట్టా

ఈ నెలలో జపానీయులు అండమాన్ దీవులమీద దాడిసల్పినట్లు విన్నాము.

అండమాన్ దీవులు ఇండియా గవర్నమెంట్ పాలనలోవి. కాగా జపానీయులదాడికి గురిఐన ఇండియా గవర్నమెంటు ప్రదేశాలలో అండమాన్ దీవులు మొదటివని చెప్పాలి.

బంగాళాఖాతంలోగల కొన్ని దీవుల సమూహానికి అండమాన్ దీవులని పేరు.

అండమాన్ దీవులకు పోర్టు బ్లెయిర్ రాజధాని. అది కలకత్తాకు 781, మద్రాసుకు 740, రంగూన్‌కు 360 మైళ్లు వుంది.

ఈ దీవుల్లో రెండు విభాగాలు: అండమాన్ దీవులని, నికోబార్ దీవులని. అండమాన్ దీవుల వైశాల్యం 2508 చతురపుమైళ్లు. నికోబార్ దీవుల వైశాల్యం 635 చతురపుమైళ్లు. మొత్తం వైశాల్యం 3143 చతురపుమైళ్లు. జనాభా దాదాపు ముప్ఫయిమైళ్లు.

అండమాన్‌కు ఆపేరు ఎట్లువచ్చింది? మన హనుమంతుని మలయా భాషలో హాండుమాన్ అంటారు. ఆ హాండుమాన్‌నుబట్టి ఈపేరు వచ్చిందని అంటారు.

అండమాన్‌ల వునికి చరిత్రకారులకు చిరకాలంగా తెలిసినదే. 1788 లో తూర్పు ఇండియా కంపెనీవారు ఆర్చిబాల్డు బ్లెయిర్‌ను పంపి అండమాన్‌లో వలస నెలకొన్నారు. అనంతర కాలంలో ద్వీపాంతరవాస శిక్షితులను అక్కడికి పంపే ఆచారం ఏర్పడింది.

అండమాన్ ఆటవిక జాతులలో పది పన్నెండు గుంపులవారు వున్నారు. జయం కలుగుతుందనే ధైర్యంవుంటే తప్ప వారు ఎవరితో కాని యుద్ధానికి తలపడరు. వారిలో జారవాస్ జాతీయులు వింతవాడిని చూసీచూడడంతో చంపివేస్తారు.

అండమాన్ భాషకూ, ఇతర భాషలకూ ఇంతవరకు ఎట్టి సంబంధమూ పొత్తిపట్టబడలేదు.

వారి ప్రధానదైవం పేరు పులుగ.

చిన్నపిల్లలు చనిపోతే వారు తమ గుడిసెల్లోనే పాతిపెట్టుకుంటారు.

వారు చేపలు, పందిమాంసము బాగా తింటారు. అండమాన్ అడవులలో పళ్లు, తేనె బాగా దొరుకుతాయి. వారు చల్లారిన అన్నాన్ని తినరు.

వారి జనపదాలకు నడుమ నాట్యం చేసేందుకు కొంత ప్రదేశం వినియోగంగా మినహాయింప బడివుంటుంది.

అండమాన్ ఆదిమవాసుల్లో విడాకులంత విరళంకాదు. ఒకపిల్ల పుట్టినతరవాత స్త్రీ అసలు విడాకు సంగతే తలపెట్టదు. భార్యాభర్తలలో ఎవరో ఒకరు చనిపోతే రెండోవారు తిరిగి వివాహంచేసుకుంటారు.

భోజనాల విషయంలో భార్యాభర్తలు సహపంక్తి భోజనాలు చేయవచ్చు. విధవలు, విధురులు, బ్రహ్మచారులు, కన్యలు ఇతరులతో సహపం‐ భోజనాలు చేయకూడదు.

పురుషుడు తనకంటె చిన్నదైన వివాహితురాలితో మాట్లాడకూడదు, పెళ్లా‐ సోదరిని తాకకూడదు, తన తమ్ము‐ పెళ్ళాన్ని ముట్టుకొనకూడదు.

ఆడపిల్లలకు సాధారణంగా పువ్వు‐ పేర్లు వుంచుతారు.

* * *

నికోబార్ దీవులు మొత్తం పందొమ్మిది. అందులో పన్నెండింటిలో ‐ జనులు నివశిస్తూవున్నారు.

నికోబార్ అనే పేరు ఆదీవుల నక్కావార్ జాతీయుల కాపురపు కాణాచులు కావడంవల్ల వచ్చిందంటారు.

నికోబార్ ఆదిమవాసులు తమ భాషను ఎంత సులభంగా నేర్పుకుంటారో ఇతరులభాషను కూడా అంత సులభంగానే నేర్చుకుంటారు.

చనిపోయిన వారిని వారిబట్టలతో ఆభరణాలతో పాతిపెట్టివేస్తారు.


నికోబారు దీవులలో స్త్రీపురుష శిశువుల్ని సమానప్రేమతో చూస్తారు.

నికోబారు జాతీయులలో తాంబూల‐ చర్వణము జాస్తి.

నికోబారు దీవులవారు ఆహార పదార్థాలలో కొబ్బరి విస్తారం వాడతారు. కొన్ని ప్రాంతాలలో కుక్క మాంసం తింటారు.

నృత్యమన్నా, సంగీతమన్నా వారి‐ ప్రీతి.

తండ్రి చచ్చిపోయిన తరవాత కొడుకులు భూములు సమంగా పంచుకుంటారు. కొబ్బరిచెట్లు అన్నీమాత్రం పెద్దకొడుకు వాటాకు దఖలు పడతాయి.




శ్రీ రాజ రాజేశ్వరీ వారి

సుమతి

"ధని, అధనుడు, రూపసి, ఒప్పనివాడు, వివేకి, మూఢశ్రేష్ఠుండు,
నీరోగుడు, గతరోగుడు అయినా కానివ్వి పతిని పాటింపవలయు కామధ్వంసీ!"

—ఇదే తెలుగు ముత్తైదువలకు

దీని ద్వారా అందే సందేశం.



DIRECTED BY K. NAGABHUSHANAM

సంయుక్త దర్శకుడు :

జి. ఆర్. రావు

గానము :

పద్మనాభశాస్త్రి

దినకరరావు

*

మాటలు :

మొక్కపాటి

నరసింహశాస్త్రి

*

ఛాయాగ్రహణము :

కమల్ ఘోష్

*

శబ్దగ్రహణం :

పి. రంగారావు

తారాసందోహం :

కన్నాంబ

సి. ఎస్. ఆర్.

ఆరణి

రామకృష్ణశాస్త్రి

బళ్ళారి లలిత

కె. వి. సుబ్బారావు

జె. శేషగిరి

Release through :

SARASWATI TALKIES, LTD.,

H.O: BEZWADA. Branch: GANDHINAGAR,

Bangalore City.

ఆంధ్రరాష్ట్రం

(౧౮౦-వ పే తరువాయి.)

నలు కనిపిస్తున్నాయి. అట్టి రాజీ జరిగిననాడు వివిధరాష్ట్రాలలో ప్రజాప్రభుత్వాలు తిరిగి నెలకొనగలవు.

అట్టి సందర్భంలో ఆంధ్రరాష్ట్రం ప్రత్యేకింపబడితేకాని తాము ఆ ప్రజాప్రభుత్వంలో పాల్గొనమని ఆంధ్రు లందరూ ఏకకంఠంతో చాటాలి.

ఆంధ్రమహాసభ కార్యకారిణీ సంఘంవారి తీరుమానాలని తీసుకుని నేను మదరాసు గవర్నరుని చూస్తాను. ఆంధ్రుల అంతస్థును నిర్వచింపమని నేను గవర్నరుని స్వయంగా అర్థిస్తాను.

ఆమీాద నేను సేవాగ్రామము పోయి మహాత్మా గాంధీని దర్శిస్తాను. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి మహాత్ముడు వ్యతిరేకుడనే అభిప్రాయం ఆంధ్రదేశంలో ప్రబలుతూ వుంది. నేను ఈ విషయంలో మహాత్ముణ్ణే నేరుగా ప్రశ్నిస్తాను.

ఆ ప్రశ్నకు మహాత్ముడు ఈయగల ప్రత్యుత్తరాన్ని నేను ఆంధ్రమహాజనులకు అందీయగలను. అటుపిమ్మట నేను తప్పక ఆంధ్రదేశ సంచారం చేస్తాను.''

బెజవాడలో విజయానందగజపతి ఇచ్చిన ఉపన్యాససారమిది.

ఇతర ఆంధ్రనాయకులవలె ఆయన ఉపన్యాసమీాయడంతో తృప్తిపడి ఊరుకోలేదు. ఉపన్యాసంలో తాను ఆంధ్రమహాజనులకు ఇచ్చిన వాగ్దానాల్ని ఆచరణలో వుంచారు.

మున్ముందుగా ఆయన మదరాసు గవర్నరును సందర్శించి ఆంధ్రుల వాంఛితాలను వారికి నివేదించారు.

మదరాసు బడ్జెట్టునుండి ఆంధ్రుల ఆదాయవ్యయపట్టికను విడతీయడం విషయంలోగల సాధక బాధకాలను విచారించారు.

కాగితం కరువు ఏర్పడడంవల్లనూ, యాభై వేల రూపాయిల అధికవ్యయం కానుండడంవల్లను ఆంధ్రాబడ్జెట్టు వేరుచేయడానికి వీలు లేకపోయిందని స్టాక్‌బ్రౌన్ చెప్పిన మాటల్ని శ్రీవారుపర్యాలోచించారు.

మదరాసు రాష్ట్రపు ఆదాయానికి ఆంధ్ర మండలాలు చేర్చే ఏకం సగానికిపైగా వుంటూ వుంది. యుద్ధనిధి వసూళ్ళలో కూడా ఆంధ్రమండలాలే అగ్రసరమై వున్నాయి. అట్టి ఆంధ్రమండలాల బడ్జెట్టును విడతీయడానికిగాను మద్రాసు ప్రభుత్వం యాభై వేల రూపాయిలు వెచ్చించడానికి వెనుకంజవేస్తూ వుండంటే ఆంధ్ర ప్రజాలోకమంటే దానికిగల ఆదరాభిమానాలు బాగా వెల్లడి అవుతూనేవున్నాయి.

బడ్జెట్టు విడతీసే విషయంలో మదరాసు ప్రభుత్వపు నాన్పుడును విజయానందగజపతి మదరాసు గవర్నరుదృష్టికి సూటిగా తెచ్చారు.

'బడ్జెట్టు విడతీయడమనేది రాజ్యాంగసంస్కరణం కాదు. పరిపాలనాక్రమంలో ఒక చిన్న మార్పు. ఈమార్పుకోసం మూడుకోట్ల ప్రజలు ఆతురులై వేచివున్నారు. బడ్జెట్టు విడతీయడానికి అవుతాయనే యాభై వేలున్నూ తమ పేర ఖర్చువ్రాసినా ఆంధ్రులకు సమ్మతమే ఆదాయవ్యయ పట్టికలో తమభాగం తమకు విడతీసే కల్పంలో ఆంధ్రులకు ఈ యాభై వేల వ్యయమూ అంత విశేషమైనది కాదు.'

విజయానందగజపతి ఇంతటి ఉదారధోరణిలో మాట్లాడడంతోటే ఇక గవర్నరు నిరుత్తరుడైనాడు. వత్సరాలుగా లక్షలాది ఏకం ఆంధ్రేతర విషయాలకు మదరాసు కోస్తాలో ధారపోస్తూవున్న ఆంధ్రులకు యాభై వేల రూపాయిల అదనపు ఖర్చు సాకుతో ఆశాభంగం కలిగించడం న్యాయం కాదని గవర్నరుకికూడా అంతరాత్మలో తోచివుంటుంది.

అందుచేత అతను ఈ విషయంలో కొంత సానుభూతిని చూపిస్తూ ఇప్పటికే కాలాతీతమైనా బడ్జెట్టు విడతీయడం విషయంలో చేయగలంతా చేస్తానని వాగ్దానం చేశాడు.

ఆమీాద విజయానందగజపతి

మచిలీపట్టణం రేవుని నైజాముకు ఇచ్చే ఉద్దేశపు వదంతులను గురించి గవర్నరును ప్రశ్నించారు. ఆ వదంతులన్నీ నిరాధారాలని గవర్నరు నమ్మబలికాడు.

అనంతరము విజయానందగజపతి ఆంధ్రమహాసభయొక్క మరిఒక తీర్మానాన్ని పురస్కరించుకొని య. యస్. యమ్ రైల్వే ఏజెంటును కూడా దర్శించి ఆ కంపెనీలోని ఉన్నతోద్యోగాల్లో ఆంధ్రులసంఖ్య అల్పాదల్పమైవున్న లోపాన్ని ఎత్తి చూపారు.

అసలు విషయాలనే కాకుండా ఇట్లు చిల్లర విషయాలను కూడా తడుముతూ విజయానందగజపతి ఆంధ్రాభ్యుదయానికి విశేషంగా ఈనాడు శ్రమిస్తున్నారు.

ఆయన శ్రమకు తగిన ప్రతిఫలం మనం పొందాలంటే మనం ఆయన చేతల కన్నిటికీ చేయూతను ఈయాలి.

మదరాసులో గవర్నరుతోడనూ, యం. యస్, యమ్ ఏజెంటుతోడనూ సంప్రదించిన పిమ్మట విజయానంద గజపతి ప్రయాణమైపోయి వార్ధాచేరి ఆంధ్రరాష్ట్ర సమస్య విషయమై మహాత్మునితో మాటలాడినారు.

విజయానంద గజపతి బెజవాడ ఉపన్యాసములో చెప్పినట్లు మహాత్ముడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకుడనే అనుమానం ఆంధ్రదేశంలో బాగా తాడుబారివుంది. విజయానంద గజపతి ఇప్పుడు మహాత్మ గాంధితో సంప్రదించిన దానికి ఫలంగా అట్టి అనుమానానికి అవకాశం లేదని తేలింది.

మహాత్ముడు ఆంధ్రరాష్ట్రోద్యమ విషయంలో ఆనందగజపతితో ఇట్లా చెప్పాడు:

"ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికి నేను ప్రతికూలుణ్ణి కాను. లోగడనే ఆ ఉద్యమం నా ఆశీర్వాదాన్ని పొందివుంది, ఈ విషయంలో నా హరిజనపత్రికలో ఒక పెద్ద వ్యాసం వ్రాయతలచివున్నాను. ప్రత్యేకాంధ్రరాష్ట్ర విషయమై మీరు ఏమైనా ప్రశ్నలువేస్తే వాటికి సమాధానాలు నాహరిజన పత్రికలో ప్రచురిస్తాను."

మహాత్ముడు చెప్పిన ఈ విషయాలన్నీ బాగానే వున్నాయి అయితే ఇంతమాత్రంచేత మనకు కొత్తగా ఒలికేది ఏమీలేదు.

ఆంధ్రకేసరి ప్రకాశపంతులు విశాఖపట్టణం సభలో కుండ బ్రద్దలు కొట్టినట్లు మాట్లాడి, గాంధిజీ వియ్యంకులైన రాజగోపాలాచార్యులవారి అరవపితలాటకాన్ని బయటపెట్టి, మదరాసు కాంగ్రెస్ మంత్రాంగపు కుళ్లుమీంది ముసుగు తొలగించడంచేత మహాత్ములవారికి ఆంధ్రులంటే ఇప్పుడిట్టి మమత పుట్టింది. ఈ సమస్య మూలంగా తెనుగు కోస్తాలో రాజగోపాలాచార్యులవారికి పరపతి పాడు కావడంవల్లనే మహాత్ములవారు మన సమస్యమీంద తమదృష్టిని ఇప్పుడు ఇట్లా ప్రసరింపచేశారు. ఆంధ్రకేసరి విశాఖపురి గర్జనలేకపోతే మహాత్ముడు ఈనాడు ఇట్లు చెప్పివుండేవాడు కాడు.

ఈ చెప్పిన దానిని ఆయన చేతుల్లో చూపినప్పుడే ఆంధ్రులకు తృప్తి కలుగుతుంది కాని వేరు విధంగా—కేవలం హరిజన పత్రికలో వ్యాసాలు వ్రాయడంవల్ల—కలగదు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ వద్దకు లోగడ ఆంధ్రులు రాయబారం వెళ్ళివున్నప్పుడు ఈసారి రాజ్యాంగ సంస్కరణాల సంప్రదింపుల్లో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కాంగ్రెస్ పూచీపడగలదని కాంగ్రెస్ పెద్దలు చెప్పివున్నారు.

నేడో, రేపో క్రిప్సు రానున్నాడు. రాజ్యాంగ సంస్కరణాలను సంప్రదింపులు సాగనున్నాయి. కావున ఆంధ్రులు ఈతరుణంలో కాంగ్రెస్‌కి దాని పూర్వపు వాగ్దానాన్ని జ్ఞాపకంచేయ వలసివుంది.

అట్లా జ్ఞాపకంచేస్తే విజయానందగజపతి చేయగల కార్యం సుకరమౌతుంది విజయానందగజపతికి క్రిప్సు పరిచయంకూడా వుంది. క్రిప్సుతోకూడా ఆయన మాట్లాడగలరు.

ఆంధ్రరాష్ట్రం రూపొందడానికి ఇది మరిఒక చక్కని అవకాశం. ఇదివరకు మనం ఎన్నో మంచి అవకాశాల్ని పోగొట్టుకున్నాము. ఈ అవకాశానికి కూడా అట్టి స్థితి పట్టకుండా వుండాలంటే మనం విజయానందుని వెన్నంటివుండాలి.

Printed at the Andhrabhumi Printing Works, 13 Mukhatal Street Vepery P.O, Madras
Editor & Publisher . Andra Seshagiri Rao B.A.